Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ్ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి
గాజువాక • శ్రీకాకుళం • కాకినాడ • భీమవరం • అమలాపురం
రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
అనంతపురం • కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
హైదరాబాద్ - సోమాజిగూడ • దిల్‌సుఖ్‌నగర్ • కూకట్‌పల్లి • చందానగర్
సుచిత్రా సర్కిల్ • సికింద్రాబాద్ • నిజామాబాద్ • ఖమ్మం
వరంగల్ • మిర్యాలగూడ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 8+4 వెల: 6.50

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్




మరెక్కడ ఊహించలేనంత తక్కువ తరుగు!
Bracelets
V.A. 3%
8%
8%
8%
8%
8%
10%
11%
V.A. 9%
9.5%
10%
12%
14%
Oddiyanam
Haaram
10%
Bangles
7%
8%
8%
8.5%
9%
9%
9%
9%
12%
Bangles
9%
Ring
11%
Haaram
11%
Necklace
11%
Jhumkas
Drops
5.5%
5.5%
8%
8%
Blackbeads
10%
10%
10%
12%
Jhumkas
12%
Haaram
12%
Jhumkas
Haaram
12%
12%
Pendants
8%
11%
ఇండియాలోనే
అతి తక్కువ ధరకు
వజ్రాభరణాలు
రూ. 54000 / క్యారెట్
1 Carat = 200 Milligrams
ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | E-F కలర్‌గ్రేడ్ & VVS క్లారిటీ | ఎక్స్ఛేంజ్ పాలసీ
తరుగు V.A.
10%
ఇలాంటి వందలాది
బ్లాక్ బీడ్స్ డిజైన్లు, కేవలం
10% తరుగుకే మా వద్ద
లభిస్తాయి.
Lalithaa
www.lalithaajewellery.com
PLEASE WATCH MY VIDEOS
@M.KIRANKUMAR_TELUGU
MY PERSONAL INSTAGRAM PAGE
విజయవాడ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి • గాజువాక • శ్రీకాకుళం
భీమవరం • అమలాపురం • రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
కాకినాడ • అనంతపురం
లక్షలాది డిజైన్లు! | 100% HUID
Customer Care: 90 99 999 916
VIRAL VIDEO
2.5+M
VIEWS

వాయిస్
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం
fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 8 వెల: 6.50

మరో ఐదు రోజులు వర్షసూచన

అసెంబ్లీలో ఏఐ ఆధారిత హాజరు నమోదు

7లో

## ఎస్కేయులో అక్రమాలపై విచారణ కమిటీ



### అసెంబ్లీలో మంత్రి లోకేష్ వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్కేయూలో అక్రమాలపై విచారణ కమిటీ వేశామని మంత్రి లోకేష్ వెల్లడించారు. శుక్ర వారం ఎపి శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొన సాగుతున్నాయి. అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ప్రశ్నించారు. 2019 24 మధ్య యూనివర్సిటీలను వైసీపీ కార్యా లయాలుగా మార్చారని మండిపడ్డారు. ఎవ రైనా ప్రశ్నిస్తే ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ బెది రించేవారని తెలిపారు. రోస్టర్ విధానం పాటిం చకుండా 25పోస్టులు భర్తీ చేశారని తెలి యజేశారు. గతంలో కుసుమ కుమారి హయాం లో అక్రమ నియామకాలు చేశారని ఆరోపిం చారు. రిజర్వేషన్లు పాటించని కారణంగా ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందనన్నారు. కూట మి ప్రభుత్వంలో సమర్థులకు వీసీ బాధ్యతలు అప్పగించారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కోరారు. ఎస్కేయూలో నియామకాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలి పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పడిపోయిన ప్రమాణాలు పెంచటం కోసం ఏమైనా చర్యలు తీసుకున్నారా ఎమ్మెల్యే ప్రశ్నించారు.

అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఎస్కేయూలో అక్రమాలపై ఫిర్యాదులు వచ్చా యని దీనిపై విచారణ కమిటీ వేశామని, నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్కేయూలో నిన్న ఓ విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని, కానీ దాన్ని రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మం డిపడ్డారు. యూనివర్సిటీలో తరగతులకు ఆటంకం కలిగించటం సరికాదన్నారు. అందరం కలిసికట్టుగా ఉన్నత విద్యను బాగు చేసుకో వాలనదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలో టాప్ 100లో తీర్చి దిద్దాలనేది సీఎం >>7

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం


### గత 15 నెలల్లో 4,71,574 మందికి ఉపాధికల్పన

మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు

యేడాదిలో గత ప్రభుత్వం కంటే మూడురెట్లు అదనంగా పెట్టుబడులు

6 బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్

### అసెంబ్లీలోన సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లో కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కలిపి మొత్తంగా ఈ ఉద్యోగాలు కల్పించామని, 20 లక్షల ఉద్యోగాల కల్పన సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో ఏడాదిన్నర తమ ప్రభుత్వ పాలనలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసం గించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా కలిపి 9093, పోలీస్ శాఖలో 6100 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు,డెవలప్మెంట్ జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు వచ్చాయి. వర్క్ ఫ్రం హోం ద్వారా 5500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. మొత్తంగా ప్రైవేట్ రంగంలో మొత్తంగా 3,48,891 మందికి ఉద్యోగాలు కల్పించినట్టు చెప్పిన చంద్రబాబు. ప్రైవేట్ సెక్టారులో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటీ, ఎంఎంస్ఎంఈలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో మొత్తం 3.48 లక్షల కల్పించాం. తాము కల్పించిన ఉద్యోగాల వివరాలను కూడా పూర్తిగా ఆన్ లైన్లో అందుబాటులో ఉంచుతాం. ఎవరు ఎక్కడ, ఎప్పుడు ఉద్యోగం పొందారు, ఏ జాబ్ చేస్తున్నారు అనే సమస్త వివరాలను పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తాం. గత పాలకులు ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సా హక బోర్డు సమావేశాలు జరిగాయి. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని ముఖ్యమంత్రి ప్రకటిం చారు. ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో కార్లు ఉత్పత్తి చేస్తోంది. 2014 19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతో పాటు ఓ మోడల్ టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేసింది. ఇసుజు, హీరోమోటార్స్ లాంటి సంస్థలు కూడా టీడీపీ హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలు ఏపీకి వస్తే వాటిని వేధించి పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారు. జాకీ సంస్థను కూడా రాష్ట్రం నుంచి తరిమేశారు. 201924 మధ్య పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వాతావరణం లేకుండా పోయింది. పీపీఏలు రద్దు చేశారు. గత ప్రభుత్వ వైఖరి దేశ ప్రతిష్ట దెబ్బతింది. ఇదే విషయాన్ని నాడు కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పింది.పీపీఏల రద్దు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కేంద్రం చెప్పినా నాటి పాలకులు >>7

## ట్రంప్ మరో సుంకాల బాంబు!

# ఔషధాలపై 100శాతం టారిఫ్

### అక్టోబరు 1 నుంచి అమలులోకి

### భారత్ ఫార్మా రంగంపై దెబ్బ



**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుం కాలు విధిస్తూ బాంబు పేల్చారు. వ్యాపారులు తొలుత విధించిన సుంకాలకు అలవాటు పడతున్న క్రమంలోనే ట్రంప్ కొత్త సుంకాలతో అలజడి సృష్టిస్తున్నారు. అక్టోబర్ 1నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే అన్ని బ్రాండెడ్ లేదా పేటెంట్ ఉన్న ఔషధాలపై 100 శాతం టారిఫ్ విధించనున్నట్లు ఆయన ప్రకటించారు. ట్రంప్ నిర్ణయం భార తీయ కంపెనీలపై తీవ్రమైన ప్రభావం చూపనుంది. అయితే అమె రికాలో తయారీ యూనిట్ల నిర్మాణం చేపట్టిన కంపెనీలకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. అదేవిధంగా అప్‌హోల్స్టర్డ్ ఫర్నీచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' వేదికగా పేర్కొన్నారు.

జాతీయ భద్రతతో పాటు ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.



## తీవ్ర అల్పపీడనంపై అప్రమత్తం

### హోం మంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్తప్రతి నిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్ప పీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడి అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఎటు వంటి అత్యవసర పరిస్థితులపైనా సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి సిద్దంగా ఉండాలని ఆదే శించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీ డనం ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ వర్షాలు కురు స్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. >>7

# రాష్ట్రంలో రైతుల పరిస్థితి వర్ణనాతీతం

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

### ఆంధ్రరత్న భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

### మెడలో ఉల్లిపాయల దండతో రైతులకు న్యాయం చేయాలని డిమాండ్



ట్రాక్టర్‌పై అసెంబ్లీలో చంద్రబాబును కలిసేందుకు మెడలో ఉల్లి దండతో బయలుదేరిన షర్మిల


**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ఇబ్బందులు ఈ కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు, రైతుల సమస్యలు,ఉల్లిధరలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ట్రాక్టర్‌లో ఉల్లిపాయల దండలు ధరించి బయలు షర్మిల బయలు దేరారు. అయితే ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ముఖ్యమంత్రిని కలిసేందుకు అవకాశం ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని షర్మిల స్పష్టం చేసారు. ఆంధ్రరత్న భవనం వద్ద షర్మిల బైఠాయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడలో ఉల్లిపాయల దండతో రైతులను న్యాయం చేయాలని డిమాండ్.రాష్ట్రంలో రైతులకు గిట్టు బాటు ధర లేక ప్రాణాలు తీసుకుంటున్నారు.రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉండటం సిగ్గుచేటు, యూరియా వాడితే క్యాన్సర్ వస్తే మరి మీరు పోసే లిక్కర్‌తో క్యాన్సర్ రాదా వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్రలో రైతు రారాజు, కాంగ్రెస్ హయంలో వ్యవసాయం సువర్ణయుగంగా ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి రాగానే తొలి సంతకం ఉచిత విద్యుత్ మీద చేసారన్నారు.రూ. 12 వందల కోట్లు బకాయిలు మాఫీ చేశారు. రైతులకు రుణమాఫీ చేశారు. రైతులను ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయానికి సాయం లేదన్నారు. అన్ని సబ్సిడి పథకాలు ఎత్తివేశారన్నారు.చంద్రబాబు పాలనలో రైతు మరణాల్లో రాష్ట్రం 3వ స్థానంలో ఉందన్నారు. రైతుకి రాష్ట్రంలో బరోసా లేద న్నారు. పండిన పంటకు గిట్టుబాటు లేదన్నారు.సీఎం చంద్రబాబు రైతులను మోసం చేశారన్నారు. ఎన్నికల్లో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. రైతును రాజు అన్నారు. రైతును సుభిక్షంగా చూసు కుంటాం అన్నారు. మద్దతు ధర లేకపోతే గిట్టుబాటు ధర కల్పిస్తాం అంటారు. చెప్పిన మాటలకు చంద్రబాబు చేతలకు సంబంధం లేదని షర్మిల విమర్శించారు. ధరలేక రైతుల పరిస్థితి దయనీ యం గా ఉంది. టమాటా ధర రెండు రూపాయలా?,ఉల్లికి ధర క్వింటాలు 50రూపాయలు ఇస్తారా? రాష్ట్రంలో ఏ పంటకు >>7

## జిఎస్టీ సంస్కరణలతో రూ.8వేల కోట్ల లబ్ధి

### ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాత వార్త ప్రతినిధి:** నూతనంగా చేపట్టిన జీఎస్టీ సం స్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి చేకూరిందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవే శపెట్టగా ఆమోదం పొందింది. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా >>7



తిరుమల కల్తీనెయ్యి కేసు

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో మరింత ముందుకు

### మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ,సెప్టెంబరు 26.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రంగంలో సంస్కరణలు తీసుకుని వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.నాలా యాక్ట్ రద్దు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శుక్రవారం చర్చించారు. నాలా యాక్ట్ రద్దు అవసరాన్ని రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. భూమి అభివృద్ధికి ఇప్పటికే వివిధ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల సంబంధిత చట్టాలతో నియంత్రణ సాధ్యమని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నాలా యాక్ట్ కారణంగా ఎవరైనా >>7

## నాలా చట్టం రద్దు

### ఏడు బిల్లులకు కౌన్సిల్ ఆమోదం

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** నాలా చట్టం రద్దు చేస్తూ ఏపీ శాసనసభ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్ర సాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ ఆమో దించింది. నాలా చట్టం వల్ల స్థానికంగా ఇబ్బందులు వస్తున్నాయని,భూ మార్పిడి చాలా ఇబ్బంది అవుతోందని మంత్రి తెలి పారు. దీనివల్ల పరిశ్రమల స్థాపన, స్థిరాస్తి రంగం అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయ న్నారు. అందుకే చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని సభకు వివరిం చారు.శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లు లను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ సవరణ బిల్లు 2025కు శాసనమండలి ఆమోదం తెలి పింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, >>7

# హైకోర్టు ఆదేశాలపై త్రిసభ్య ధర్మాసనం స్టే

### సిట్ దర్యాప్తు ఏమైందని ప్రశ్న

**తిరుమల,సెప్టెంబరు26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమ లేశుని లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరా కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాజీ పిఎ చిన్నప్పకు శుక్రవారం సుప్రీంకోర్టు త్రిసభ్యధర్మాసనం నోటీ సులు జారీచేసింది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై ఊరట లభించలేదు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సిబిఐ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఏపి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై త్రిసభ్యధర్మాసనం స్టే ఇచ్చింది. ఈ కేసులో సిట్ దర్యాప్తు ఏమైందనే కోణంలో ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తిరు మల లడ్డూ దర్యాప్తు కేసులో సిట్ వేరొక అధి కారికి అధికారాలు బదలాయించడం సరికాదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీ సులు జారీచేసింది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితులుగా ఉన్న పోమిల్‌జైన్, విపిన్‌జైన్,అపూర్వ వినయ్‌కాంత్ చావ్డాలకు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అయితే తాజాగా సుప్రీం త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీచేయడం సంచలనంగా మారింది. మరీ రానున్నరోజుల్లో దేవదేవునికి మోసం చేసిన వారి పరిస్థితి ఏమిటనేది తేలిపోనుంది.

**ఇప్పటికే ఆధారాలు సమర్పించిన సిట్ :** భక్తులు పవిత్రంగా భావించే లడ్డూ >>7

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజాప్రయోజన ప్రకటన
fssai
Eat Right India
ఆహార పరిరక్షణ, ప్రమాణాల అమలు విభాగం
బెల్లం తయారీలో హైడ్రోస్‌ను అధిక మోతాదులో వాడే వారికి చట్టపరమైన హెచ్చరిక
కమర్షియల్‌గా కృత్రిమ రంగులతో బెల్లం తయారుచేసే వారిలో కొందరు బెల్లం బంగారం రంగు రావడానికి హైడ్రోస్, రంగులను అధిక మోతాదులో వాడుతున్నారు. కొంతమంది బెల్లం తయారీలో పంచదారను కలిపి తయారు చేస్తున్నారు.
ఇలా చేయడం చట్టరీత్యా నేరం


నియమాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసిన వారికి ఆహార పరిరక్షణ, ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 59 ప్రకారం మూడేళ్ళ వరకు కఠిన కారాగార శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా విధిస్తారు. యావత్తు బెల్లం తయారీదారులు, రైతులు, కమీషన్ ఏజెంట్‌లు, అమ్మకందారులు, నిల్వదారులు, రవాణాదారులు అంతా తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్‌లు పొందాలి. లేని పక్షంలో ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టం-2006, సెక్షన్ 63 ప్రకారం రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తారు
సలహాలు, ఫిర్యాదుల కోసం సంప్రదించండి
సంచాలకులు 08645 2410295
జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 9440379755
జారీ చేసినవారు : ఆహారభద్రత కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వార్త

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.

-జి.ముర్రే

# స్వదేశీ ఉద్యమ సంకేతం!

స్వాతంత్ర్యోద్యమ సమరంలో విదేశీ వస్త్రల బహిష్కరణకు ఉద్యమకారులు ఎంతగా ఉత్సాహంలో నడుంకట్టారో, ఇప్పుడు విదేశీ తయారీ వస్తువులను మించి స్వదేశీ తయారీని ఆహ్వానించాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్రమోడీ పదేపదే నొక్కి చెబుతున్నారు. అప్పటిలోలా బహిష్కరణ వంటి ఘాటైన పదాలను కాకుండా మన ఉత్పత్తులే మనకు శ్రీరామరక్ష అనే ధోరణిలో తన స్వీయ అభిప్రాయాన్ని భారతీయులకు నచ్చచెబుతున్నట్లుగా ప్రస్తావిస్తున్నారు. ఈపరిస్థితి భారత దేశానికి ఎందుకు అవసరమయ్యిందో అందరికీ తెలిసిందే. విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి చేసుకుంటున్న వస్తువుల విషయంలో అమెరికా భిన్న వైఖరి అవలంబిస్తూ విద్వేష భావాలను వెళ్లగక్కుతున్న పరిస్థితులే అందుకు కారణం. నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి భారతీయులకు అనేక సందర్భాల్లో, వివిధ విషయాల్లో ఎలా ఉండాలో చెబుతూనే ఉన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్వచ్ఛభారత్ వంటి అనేక నిర్మాణాత్మక పథకాలను ప్రవేశపెట్టారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం కింద చిప్‌ల నుంచి షిప్‌ల వరకు మనమే రూపకల్పన చేసుకోవాలని ప్రధాని భారతీయులను ప్రోత్సహిస్తున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దాదిగా తొలినాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన విధానాలను సైతం ప్రస్తుత కాలమాన పరిస్థితులకుఅనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేలా నిర్ణయించినట్లు ప్రధాని ఇటీవల సమావేశాల్లో చెప్తున్నారు. ఢిల్లీ గ్రేటర్ నోయిడాలో ఉత్తర్‌ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభ సభలో మాట్లాడుతూ ప్రధాని ఇటీవల తలెత్తిన పరిస్థితుల రీత్యా స్వదేశీ తయారీపై బాగా దృష్టి సారించాల్సిన పరిస్థితులను వివరించారు. భారత సైనిక వ్యవస్థ దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని ఇతర దేశాల ఆయుధ బేహారులపై ఆధారపడరాదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కేవలం రక్షణఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌నే ఏర్పాటు చేస్తున్నట్లు, రష్యా భాగస్వామ్యంలో యుపిలోనే ఏకె 203 రైఫిళ్లనుతయారు చేస్తున్నట్లు వివరించారు. దేశంలో 55 శాతం మొబైల్ ఫోన్లను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు వెల్లడించారు. మొబైళ్ల తయారీలో భారతదేశం ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉండడం గర్వకారణమని ప్రధాని వివరిస్తున్నారు. కొత్తగా తెచ్చిన జిఎస్టీ సంస్కరణలతో స్వదేశీ వస్తువులకు, ఆటోమేటిక్, రవాణా వాహనాలపై సైతం పన్నులు తగ్గినందున ఇక్కడ సమకూర్చుకునేందుకు భారతీయులు ముందుకొస్తున్నారన్నారు. భారత్ స్వయం సమృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకత ఉందని, ఇతర దేశాలపై ఆధారపడడం తగదని, దానిని తగ్గించుకోవాలని చూస్తోందన్నది ప్రభుత్వ సంకల్పం. అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వాచాలత, సుంకాల వడ్డింపు తర్వాత భారత్ మరింత దృఢనిశ్చయంతోఉంది. బ్రహ్మోస్ క్షిపణుల తయారీకి ఇప్పుడు భారత్‌పెట్టింది పేరు. సొంత అణ్వాయుధాలతో పాటు, ఆయుధ సంపత్తి కలిగి ఉండ దంలో భారత్ ముందంజలో ఉంది. గత 11ఏళ్లుగా 'మేకిన్ ఇండియా' కార్యక్రమం సాగుతోంది. దేశీయ కంపెనీలను ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తెచ్చిన పథకంగాఘనత కెక్కింది. అయినా ఎందుకో ఈపథకం కింద ప్రారంభించిన ఎన్నోరంగాల స్టార్టప్‌లు ప్రస్తుతం మూసివేతకు గురైనట్లు కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. స్వదేశీ మంత్రం దేశ స్వాతంత్ర్యానికి శక్తినిచ్చి ముందుకు నడిపించినట్లే తాజా పరిస్థితులు భారతదేశ శ్రేయస్సుకు ఆలవాలమవుతాయని ప్రధాని ఆదినుంచి చెబుతూనే ఉన్నారు. ట్రంప్ సుంకాల తాకిడి తర్వాత ఈనినాదం మరింత దద్దరిల్లిపోయింది. 11ఏళ్లుగా కొద్దోగొప్పగానో సాగుతున్న మేక్ ఇన్‌ఇండియా ప్రయత్నాలు ఈసారైనా మరింత ముందుకు సాగిపోతాయని ఆశిద్దాం. ప్రస్తుతం తెలిసోతెలియకో విదేశీవస్తువులు మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. కాని ఇక పైనైనా స్వదేశీతయారీ వస్తువుల వినియోగం అవసరమన్న విషయం విస్తృత ప్రాచుర్యంలోకి వినిమయంలోకి రావాలి. ఇకపై భారతీయులంతా దేశంలోతయారైన వస్తువులనే వినియోగించాలి. కొనుగోలు చేయాలి. ప్రతిదుకాణమూ స్వదేశీ వస్తువులనే అలంకరించాలి. స్వదేశీవస్తువులనే కొంటానని గర్వంగా ప్రతినపూనాలని ప్రధాని కోరుతున్నారు. ఈమేరకు అన్ని సందర్భాల్లోనూ విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఆ మేరకు తయారీ రంగం అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు. ఇతర దేశాలపై ఆధారపడడ మన్నది భారత్‌కు అతిపెద్దశత్రువని ఆనాడే ప్రధాని చెప్పారు. 140 కోట్లమంది ప్రజల భావితవ్యాన్ని విదేశీ శక్తులపాలు చేయబోమని ఎంతో ఆత్మనిర్భరతతో ప్రకటించారు. 2014 సెప్టెంబరు 25న పెద్దఎత్తున ప్రచారంలోకి వచ్చిన'మేకిన్ ఇండియా' మళ్లీ స్వదేశీ వస్తు తయారీ ఉద్యమానికి పునరంకితం కావడం ఆహ్వానించదగినదే. ఈదేశానికి అవసరం కూడా. ఏడున్నర దశాబ్దాలుగా నెరవేరని ఆశయంకొత్త సంకల్పంతో ముందుకుసాగడం ఎంతోఅవసరం. తయారీ రంగంలోయేటా 12-14శాతం వృద్ధిరేటు, 2022 నాటికి జిడిపిలో తయారీరంగం వాటాను 25 శాతానికి పెంచడమనే లక్ష్యంతో తొలిఅడుగులు వేసినాపూర్తి లక్ష్య సాధన జరుగలేదు. ఆనాటికి కనీసం 10కోట్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని కేంద్రప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఇప్పుడదే లక్ష్యంతో మేకిన్ ఇండియా పునఃసంకల్పంతో పరుగులుపెట్టాలని జాతిజనులందరూ కోరుకుంటున్నారు.

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.



ఐ.జాన్సన్

ఎవరైనా మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. కృషితో సంపాదించుకునేది శాశ్వతమైనది.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### నగరీకరణతో తడబడుతున్న నవీన సమాజం

నగరీకరణ అంటే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు జనాభా తరలిపోవడం, నగరాల విస్తరణ జరగడం, ఆధునిక జీవనశైలులు ఏర్పడటాన్నిసూచిస్తుంది. ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, విద్యావైద్య సదుపాయాలు, ఆధునిక జీవన సౌకర్యాలు నగరాలవైపు ప్రజలను ఆకర్షించే ప్రధాన కారణాలు. అయితే వేగంగా జరుగుతున్న నగరీకరణ అనేక సమస్యలకు కారణమైంది. అధిక జనాభా ఒత్తిడి, స్లమ్‌లు, మౌలిక వసతులకొరత, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం వంటి సమస్యలు పెరిగాయి. ఖర్చు జీవన విధానం పెరగడంతో న్యూ రిచ్ పీపుల్"లో కొత్త అలవాట్లు - లగ్జరీ షాపింగ్, వినోదం, రెస్టారెంట్ కల్చర్ విస్తరించాయి. దీని వలన పేద-ధనిక మధ్య అంతరం పెరుగుతోంది. గ్రామీణాభివృద్ధి, డీసెంట్రలైజేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల అవగాహనతోనే ఈ సవాళ్లను ఎదుర్కోవాలి.

- వెంకటరమణ, గిలకత్తుల

### విస్తరిస్తున్న కేన్సర్ ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ప్రతిసంవత్సరం కోటికిపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. భారతదేశంలో మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు ముందస్తు స్క్రీనింగ్, అత్యాధునిక పరిశోధనల ద్వారా ఈ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. అయితే, భారతదేశంలో వైద్య సౌకర్యాలు, ఆంకాలజిస్టులు, ఆధునిక యంత్రాలు చాలాతక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి ఒక సమగ్రవ్యూహం అవసరం. దీనిలో నివారణ, ముందస్తు గుర్తింపు, నాణ్యమైన చికిత్స, మానవ వనరుల పెంపు వంటి అంశాలు ఉండాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### దసరాకు బస్సు చార్జీలు పెంచరాదు

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం దసరా స్పెషల్ అంటూ ఆకస్మాత్తుగా బస్సు చార్జీలు పెంచరాదు. గతంలో రాఖీ పౌర్ణమికి అధికచార్జీలు వసూలుచేసింది. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. పేద, మధ్యతరగతి వారిపై ఆర్థికభారం పడే అవకాశంఉంది. కావున దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### దిగజారిపోతున్న నైతిక విలువలు

రెక్కలొచ్చక ఎగిరిపోవడం తప్పుకాదు. కానీ, ఆరెక్కలకు ప్రాణం పోసిన కన్నవారిని మరచిపోవడం ముమ్మాటికీ తప్పే! వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి, వారి సంరక్షణ కన్నబిడ్డలుతీసుకోవాలి. కాని, నేడు అలాజరగడం లేదు. కన్నబిడ్డలే తల్లిదండ్రులను వీధిపాలు చేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. కొందరు వృద్ధాశ్రమంలో జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే సమాజంలో నైతిక విలువలు, మానవతా విలువలు దిగజారిపోతున్నాయి. దాంతో కుటుంబసంబంధాలు బలహీనపడుతున్నాయి. ధనంవచ్చాక గతాన్ని మర్చిపోవడం, పెళ్ళికాగానే కన్నవారిని వదులుకోవడం మంచిదికాదు. తల్లిదండ్రులను సంరక్షించడం, వారి బాగోగులు చూసుకోవడం కొడుకుల విధి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విదేశీ దిగుమతులను ఆపాలి

**ఈమధ్య** మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ విదేశీ వస్తువులను కొనకుండా స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వాటినే కోలుగోలు చేయాలని సందేశాలు ఇస్తున్నారు. స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్నసమయంలో గాంధీగారు ఇలాగే సందేశాలను యివ్వగా రోడ్ల మధ్యలో కొన్న విదేశీవస్త్రాలు, ఇతర సామాగ్రిని రాసిగా పోసి తగులబెట్టారు. మోడి గారి ఉపదేశం కార్యాచరణం కావాలంటే ముందుగా విదేశీ వస్తుతులను దిగుమతి చేయడం ఆపాలి. ఆపకపోతే జనాలు వాటికోసమే ఎగబడికొంటారు. కారణం ఏమంటే అవి చవకగా చక్కని పనితనం కలిగి ఉంటాయి. ఎగుమతి దిగుమతులు లేకపోతే దేశాలు అభివృద్ధి పథంలోకి పయనించలేవు. సాధ్యమైనంత వరకు స్వదేశీ తయారీలకు అన్ని రకాలసదుపాయాలు కలుగజేసి ప్రోత్సాహం ఇస్తే చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రతీ మండలంలోనూ నెలకొల్పేందుకు పారిశ్రామిక వేత్తలు ఉత్సాహం చూపించగలరు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నిధుల కేటాయింపులు జరపాలి

ట్రంప్ మనకు అవకాశము కల్పిస్తున్నారు స్వశక్తితో ఎదగడానికి స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడానికి తద్వారా ఆత్మనిర్భరత సాధించడానికి. ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటీ 8 వ ప్రణాళికలో అమలు చేసిన విధానాన్ని అమలు చేయడం ఇప్పుడు భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ప్రపంచంలోనే అత్యుత్తమైన టెక్నో క్రాట్లు భారత్‌లోనే ఉన్నారు కాబట్టి వారి సేవలను భవిష్య తారలను అంతే నిపుణులుగా తయారు చేసుకోవడానికి ఉపయోగించాలి.

-భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెలుగుపై ఆర్భాటాలే కానీ ఆచరణేది?

**స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాం తాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబం ధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్ లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించిపెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇప్పటికే ఎన్నో భాషలు కనుమరుగయ్యాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమవాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే ఇవి. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే మాట వాస్తవం కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అని పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులిడాల్సిందే. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం, ప్రోత్సహించడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లోనే మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థలు దాదాపు మూతపడ్డాయనేచెప్పొచ్చు. అక్కడక్కడ కొద్దిగా మిగిలి ఉన్నా అవికూడా కనుమరుగయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారినిప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు భాష దేశంలోనే ఒక విశిష్ట గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మలయాళం వంటి వాడుకలో ఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎన్నోదేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధనవైపు అడుగులు వేస్తూ ఆయా భాషల ఉనికిని కాపాడుకోవడమే కాదు ప్రోత్సహించి ఉన్నత స్థానంలో ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. జపాన్, సింగపూర్, కాంబోడియా, వియత్నం, థాయిలాండ్, మలేసియా తదితర దేశాల్లోవిద్యాబోధన పాఠశాలల స్థాయిలోనే మాతృభాషలో జరుగుతుంది. జింబాబ్వే తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషకే పరిమితం చేస్తున్నాయి. ఇక రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో సరైన పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో

## ఒక్క మాట

తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమభావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం, నామోషిగా భావించే రోజులు దాపురించాయి. ఇంకొకపక్క తెలుగు అమలుకు ఎన్నోచట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికారభాష సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామ మాత్రపు అధికారాలు కూడా ఆసంఘాలకు లేకుండాచేశారు. గతంలో పనిచేసిన అధికార భాషసంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు, సమావేశాలు పెట్టి సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అవి అలంకారప్రాయంగా తయారయ్యాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే 14న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు, ఫైళ్లు అన్నీ తెలుగులో ఉండాలని నిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుండి తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అన్ని పక్కన పెట్టి ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ఒకటో తరగతే కాదు, అంతకుముందు రెండేళ్లనుండి ప్రారంభమయ్యే విద్యాభ్యాసంలో నర్సరీ, ఎల్‌కెజీ అంటూ ఇంగ్లీషులోనే మొదలు పెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన, సుమతీ, వేమన, దాశరథి, ధర్మపురి లక్ష్మినర్సింహా లాంటి శతకాలు కనుమరుగైపోతున్నాయి. తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదన అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్ననిర్లక్ష్యం, అశ్రద్ధ సామాన్యులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఒకసారి పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేరాల్లో చార్జ్‌షీట్ పకడ్బందీగా తయారుచేసి న్యాయస్థానాల్లో దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే వాదనలు అప్పట్లో బాగా వినిపించాయి. దీనిపై ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ సమగ్ర అధ్యయనం చేసేందుకు క్షేత్రస్థాయిలో ఐదారువేల మందికిపైగా కిందిస్థాయి పోలీసు ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది. ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో అభియోగపత్రాన్ని తయారు చేయిస్తున్న విషయం ఆ అధ్యయనంలో వెలుగు చూసింది. తాను చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో అంతగా ప్రావీణ్యత లేని కిందిస్థాయి ఉద్యోగులు తర్జుమా చేయడంలో చాలా మారిపోతున్నాయి. బాధితుల్లో చాలా వరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో చార్జ్‌షీట్‌లో ఏమిరాశారో తెలియకుండాపోయి కేసులు వీగిపోతున్నాయి. కంప్యూటర్లు వచ్చిన తరువాత మరింత సులభమైపోయింది. ఇది పోలీసు శాఖకు సంబంధించిన ఉదాహరణ మాత్రమే. ప్రజలతో నేరుగా సంబంధాలుండే రెవెన్యూ, మున్సిపల్, రవాణా వైద్యఆరోగ్యం తదితర అన్ని శాఖల్లోనూ ఇవే ఇబ్బందులు సామాన్యులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎందరో బీదాబిక్కీలకే కాదు మధ్యతరగతి వర్గాలకు కూడా ఎంతోమేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియంది కాదు. దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో కిందిస్థాయి పోలీసు అధికారులతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లోతమ ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా స్థానిక భాషల్లోనే జరుపుకుంటున్నారు. తెలుగురాష్ట్రాల్లో అమలు చేయాలంటే పెద్ద కష్టం కాదు. కొత్త చట్టం కూడా చేయాల్సిన పనిలేదు. ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో న్యాయాధికారులు తెలుగులో కూడా తీర్పులిస్తున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులను దేశంలోని ఆయా భాషల్లోకి తర్జుమా చేసి అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాంతాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబంధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్‌లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# హెచ్-1బి కొత్త విధానంతో ప్రతికూల ప్రభావం?

రామ కిష్టయ్య సంగన భట్ల

అమెరికాలో ఉన్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించడానికి ఉపయోగించే ప్రధాన వీసా పథకం హెచ్-1బీ. 1990లో యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ద్వారా ఈ వీసా ప్రవేశపెట్టబడింది. అప్పటి నుండి ఇది అమెరికా టెక్నాలజీ, ఇంజినీరింగ్, వైద్య, పరిశోధన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతంప్రతి సంవత్సరం 85,000 హెచ్-1బీ వీసాలను జారీ చేస్తున్నారు. అందులో 65,000 సాధారణ కేటగిరీకి, 20,000 అమెరికా విశ్వవిద్యాలయాల్లో మాస్టర్స్ డిగ్రీ లేదా అంతకంటే పైచదువులు పూర్తిచేసిన వారికి కేటాయిస్తారు. గణాంకాల ప్రకారం ఈవీసాలలో దాదాపు 70శాతం వరకు భారతీయులకే లభిస్తున్నాయి. ఉదాహరణకు, 2022లో జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 72.6 భారతీయులే. 2019లో జారీ చేసిన 188,123 హెచ్-1బీ వీసాలలో 131,549 భారతీయులే పొందారు. ఈ సంఖ్యలు భారతీయ ఐటీ ప్రతిభ ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రాధాన్యం పొందిందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ వంటి ఐటీ సంస్థలు వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను అమెరికాలోని ప్రాజెక్టుల కోసం పంపుతున్నాయి. అయితే తాజాగా అమెరికా ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం ఈ సమీకరణాన్ని పూర్తిగా మార్చే అవకాశం ఉంది. కొత్త మార్పుల ప్రకారం లాటరీ విధానానికి బదులు నైపుణ్యాలు, జీతస్థాయి ఆధారంగా వీసాలను కేటాయించనున్నారు. అంటే, ఎక్కువ జీతం ఇచ్చే ఉద్యోగదారులకు ప్రాధాన్యం లభిస్తుంది. దీనివల్ల తక్కువ జీతాలతో భారతీయులను నియమించే ఔట్‌సోర్సింగ్ కంపెనీలకు గట్టి దెబ్బ తగలవచ్చు. అలాగే వీసా గడువు పొడిగింపు కఠినతరం చేయడం, డాక్యుమెంటేషన్ ప్రక్రియను మరింత కఠినతరం చేయడం వంటి అంశాలు కూడా చేరాయి. ఈ మార్పులు భారతీయ ఐటీ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. భారతీయ ఐటీ సేవల నుండి అమెరికాకు వచ్చే ఆర్థికలాభం 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 150 బిలియన్ అమెరికన్ డాలర్లు. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ నిపుణులు సుమారు 4.5 లక్షల మంది ఉన్నారని అంచనా. వీరి మీద వీసా పరిమితులు విధించడం వల్ల ఆర్థిక లావాదేవీలు మాత్రమే కాదు, వారి కుటుంబాల భవిష్యత్తు పైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. గ్రీన్ కార్డ్ ప్రక్రియలో భారతీయులకు ఎదురయ్యే ప్రధాన సమస్యలు వేచి చూసే కాల వ్యవధి. ప్రస్తుతం గ్రీన్‌కార్డ్ కోసం సుమారు 10-15 సంవత్సరాలు వేచి ఉండాల్సివస్తోంది. దీనివల్ల భారతీయ కుటుంబాలు అనిశ్చితి, ఆందోళనలో మునిగి పోతున్నాయి. చాలామంది ఇతర దేశాలు కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు. భారత ప్రభుత్వం ఈ విషయంపై పలు మార్లు అమెరికా అధికారులతో చర్చలు జరిపింది. 2017లో ప్రధాని నరేంద్రమోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైనప్పుడు కూడా హెచ్-1బీ వీసా సమస్య ప్రస్తావనలోకి వచ్చింది. ఇటీవల ప్రధాని మోడీ-ప్రెసిడెంట్ జో బైడెన్ సమావేశాల్లో కూడా ఇదేఅంశం ప్రస్తావనలోకి వచ్చింది. అమెరికా వీసాపరిమితులు భారతీయ ఐటీరంగాన్ని మాత్రమే కాకుండా అమెరికా టెక్‌రంగాన్నే దెబ్బతీయవచ్చని భారత్ స్పష్టంగా చెబుతోంది. ●

# ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగం కీలకం



డాక్టర్ రామకృష్ణ బండారు

ప్రపంచంలో వ్యాపార రంగాలలో పర్యాటక రంగం ఒక ప్రత్యేకమైనది. పర్యాటక రంగం ద్వారా దేశాలమధ్య సామాజిక సాంస్కృతిక సంబంధాలు ఏర్పడతాయి. ఒకప్పుడు పర్యాటక రంగాన్ని దేశాల మధ్య వారధిగా, దేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే ఒక మార్గంగా 'వ్యాపారేతర'దృష్టితో చూసేవారు. కానీ గడచిన కొన్ని దశబ్దాలుగా పర్యాటక రంగాన్ని పక్క వ్యాపార దృక్పథంతో చుస్తున్నారు. తమ దేశ అభివృధికి దోహదం చేసే ఒక 'వ్యాపార సేవ' గా పరిగణించి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రదేశాలను సుందరీకరించుతున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యాటకులను ఆకర్షించుటే ధ్యేయంగా దేశీయవిధానాలను సైతం సరళీకరించుతున్నారు. కారణం, విదేశీ పర్యాటకులతో విలువైన విదేశీ ద్రవ్యం లభించడమే కాకుండా దేశాలకు ఆదాయ వనరుగా ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా మారడమే. ప్రపంచంలో కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా పర్యాటక రంగం ఆదాయం పైనే ఆధారపడి ఉన్నాయి. ఒకప్పుడు పర్యాటకం ఒక 'విలాసం' కాగా ఇప్పుడు ఇది ఒక 'నిత్యవసరం', ప్రజల జీవన స్థాయిలో వచ్చిన మార్పులే దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో అయితే ఇది నిత్యకృత్యం. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగంలో నమోదవుతున్న వృద్ధే దీనికి నిదర్శనం. కరోనా ముందు, కరోనా తరువాత పర్యాటకరంగం ఆకాశమే హద్దుగా దూసుకుపోయింది. వరల్డ్ బ్యాంకు డేటా ప్రకారం, 1995సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకుల సంఖ్య 1.08 బిలియన్ కాగా 2019 సంవత్సరం నాటికి పర్యాటకుల సంఖ్య 2.4 బిలియన్ చేరుకుంది. ఇక ఆదాయ పరంగానుమిగిలిన సేవ రంగాలకంటే పర్యాటక రంగం ముందంజలో ఉన్నది. 1995 సం॥లో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ఆదాయం 427.57 బిలియన్ ఉంటే అది 2019 నాటికి 1.47 ట్రిలియన్‌కు చేరుకుంది. ప్రపంచ పర్యాటక మరియు ప్రయాణ మండలి 2020 గణాంకాల ప్రకారం, 1995లో ప్రపంచ 'స్థూల జాతీయోత్పత్తిలో' ట్రావెల్ అండ్ టూరిజం రంగం వాటా సుమారు 1.5 శాతం ఉండగా అది 2019 నాటికి ఆ సంఖ్య 10.3 శాతానికి చేరుకుంది. 2019 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 330 మిలియన్ల మందికి పర్యాటక రంగంలో ఉపాధి లభించింది. ప్రతీ పది మందిలో ఒకరు పర్యాటక రంగంలో ఉపాధి పొందుతున్న వారే. ప్రత్యక్ష ఉద్యోగ కల్పన కన్నా పరోక్ష ఉపాధి కల్పన ఈ రంగం ప్రత్యేకత. ఇక పెట్టుబడుల విషయానికి వస్తే 2010లో ఈ రంగంలో సుమారు 754. 6 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ప్రవాహం జరిగితే అది 2019 నాటికి 1.1 ట్రిలియన్‌కు చేరుకుంది. ఇది మొతం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల పెట్టుబడుల ప్రవాహంలో 4.5 శాతం.



ఈ గణాంకాలు చాలు పర్యాటక రంగం ప్రాముఖ్యతను ప్రపంచ స్థాయిలో అర్థం చేసుకోవడానికి. ఇక, మనదేశంలోను పర్యాటక రంగం చాలా కీలకమైనది. దేశ జిడిపిలో సుమారు 9 శాతం ఈ రంగం నుండే వస్తుంది. 2001 సంవత్సరంలో విదేశీ పర్యాటకుల రాక కేవలం 2.54 మిలియన్ ఉండగా అది 2019 కి 10.93 మిలియన్ కు చేరుకుంది. అదేవిధంగా, విదేశీ మారక ద్రవ్యం 2001లో 3,198 మిలియన్ ఉండగా అది 2019 కి సుమారు 30,058 మిలియన్‌కు చేరుకుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఈ రంగంలో ఎక్కువే. 2019 వరకు ఇలా దేశ ఆర్థిక వ్యవస్థకే కాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ఇంధనంలా దోహదపడిన పర్యాటక రంగం కరోనా మహమ్మారి కారణంగా దారుణంగా దెబ్బతిన్నది. వరల్డ్ టూరిజం బారోమీటర్ 2025 నివేదిక ప్రకారం, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య 2020 సంవత్సరంలో 407 మిలియన్, 2021లో 457 మిలియన్, 2022 లో 960 మిలియన్ 2023 లో 1286 మిలియన్ కాగా 2024 నాటికి 1400 మిలియన్‌కు చేరుకుంది. గత నాలుగేళ్లలో పర్యాటక రంగం ఎంతగానో పుంజుకుంది. ఇక అంతర్జాతీయ పర్యాటక ఆదాయం కూడా 2020లో 558 బిలియన్, 2021లో 638 బిలియన్, 2022 లో 1120 బిలియన్, 2023 లో 1380 బిలియన్, 2024 లో 1,900 బిలియన్ డాలర్‌కు చేరుకుంది. అటు ఉద్యోగ అవకాశాలు కూడా పర్యాటక రంగంలో రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ జిడిపి పర్యాటక రంగంవాటా సుమారు 10 శాతం. కరోనా తరువాత ఇండియాలో పర్యాటక రంగం గాడినపడటానికి అటు రాష్ట్ర ప్రభుత్వాల చొరవతోపాటు, ఇటు కేంద్ర ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకుంటున్నాయి. స్వదేశ్ దర్శన్ స్కీమ్ క్రింద, 71 ప్రాజెక్ట్స్ అభివృది కోసం 2022 సంవత్సరంలోలో సుమారు రూ.5500 కోట్లు కేటాయించింది కేంద్రప్రభుత్వం. అలాగే, 500 కంటే ఎక్కువ పర్యాటక ప్రదేశాలలో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఏప్రిల్ 2022లో, హెరిటేజ్ సర్క్యూట్ థీమ్ కింద మంత్రిత్వశాఖ 10కొత్త ప్రాజెక్టులను మంజూరు చేసింది. కేవలం సాంప్రదాయ టూరిజం ప్రొడక్ట్స్ కాకుండా, నిచ్ టూరిజం ప్రొడక్ట్స్‌లను డెవలప్ చేసి ఎక్స్పీరియన్స్ టూరిజంను పర్యాటకులకు అందించే విధంగా నిర్ణయాలను తీసుకుంటుంది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెల్త్ టూరిజంలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. 2023లో దేశ హెల్త్ టూరిజం మార్కెట్ 6.79 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గణాంకాల ప్రకారం, ఇండియా నుండి విదేశాలు చూడ్డానికి వెళ్లే పర్యాటకుల సంఖ్య ఎక్కువ. అందుకే డొమెస్టిక్ పర్యాటక ప్రాంతాలను అభివృది చేసి 'ఇన్ బౌండ్ టూరిజం'ను పెంచేలా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుంది. కేవలం పాలసీల రూపకల్పన, కేటాయింపులతో సరిపెట్టకుండా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం తన పర్యటనల ద్వారా దేశంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను ప్రమోట్ చేస్తున్నాడు. గత ఏడాది ప్రధానిమోడీ లక్షద్వీప్ను ఎందుకు సందర్శించారో, అందులోనిలక్ష్యమేంటో తెలియనిది కాదు! భారతీయ పర్యాటక ప్రాంతాల ప్రమోషన్‌లో భాగంగానే లక్షద్వీప్ స్నార్కెలింగ్, గుజరాత్ పంచకుయ్ బీచ్ లో స్కూబా డైవింగ్ చేశారు ప్రధాని మోదీ. తద్వారా, ఆయాప్రాంతాలలో పర్యాటకుల తాకిడి పెరిగింది. అంతే కాదు, వచ్చే ఐదేళ్లలో స్విట్జర్లాండ్ను మరిపించేలా కశ్మీర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు ప్రధాని. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలవలన కశ్మీర్ ప్రాంతం పర్యాటకంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఇలా పర్యాటక రంగం అభివృద్ధి వలన ఆర్థిక వ్యవస్థ బలపడడంతో పాటు సామాజిక, సాంస్కృతిక సంబంధాలు బలపడతాయి. పర్యాటక రంగం వికసిత భారత్ 2047లో కీలకపాత్రను పోషించనుంది. ●



## ఎమ్మెల్యే బాలకృష్ణ పోస్టర్ ప్రదర్శనతో
# తిరుపతిలో భూమన ఇంటివద్ద ఉద్రిక్తత

**తిరుపతి,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం ,వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై హిందూపురం ఎమ్మెల్యే,సినీనటుడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసిపి నేతలు మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఆయన అలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని పెద్దఎత్తున నిరసిస్తూ వైసిపి నేతలు శుక్రవారం ఉదయం తిరుపతిలోని భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటివద్ద ఆందోళన చేశారు. బాలకృష్ణ డిసిబిలిటీ పోస్టర్‌ను ప్రదర్శించడంతో సమాచారం అందుకున్న తిరుపతి పోలీసులు అక్కడకు చేరుకున్నారు. దీంతో పోలీసులకు వైసిపి నేతలకు మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది.వైసిపి నేతల చేతుల్లో ఉన్న బాలకృష్ణ పేరుతో ఉన్న డిసిబిలిటీ పోస్టర్‌ను,అప్పట్లోని వార్త ప్రచురించిన ఓ పత్రిక నులాక్కునే ప్రయత్నంతో ఇరువర్గాలకు తోపులాట జరిగింది.

పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బాలకృష్ణను అరెస్ట్ చేయాలని వైసిపి నేతలు మల్లం రవిచంద్రారెడ్డి, సురేష్, రాజేంద్ర, ఉదయ్‌వంశీ, అజయ్, ఇమామ్ , మహి తదితరులు డిమాండ్ చేశారు. వైసిపి నేతలను పోలీసులు బలవంతంగా అదుపుచేశారు.

## డయేరియా, జిఇ వ్యాప్తి కాకుండా కలెక్టర్లు
# పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
### సిఎస్ విజయానంద్



సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష చేస్తున్న సిఎస్ విజయానంద్

**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా,జిఇ వంటి సీజనల్ గా వచ్చే వ్యాధులు వ్యాప్తి కాకుండా జిల్లా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సీజనల్ కండిషన్స్ అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం జరిపారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఎక్కడైనా డయేరియా,జిఇ వంటి కేసులు వస్తే వెంటనే ఆయా ప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి వివిధ ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా నిలిపివేయడంతోపాటు మంచినీటి పైపులైన్ల లీకేజిలను పూర్తిగా నియంత్రించాని చెప్పారు.ఇటీవల విజయవాడ, గుంటూరు నగరాల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమయాల్లో అధికార యంత్రాంగం తక్షణం స్పందించి వైద్య శిబిరాలను ఏరా ్పటు చేయడంతోపాటు ఫుడ్ స్టాల్స్‌ను పూర్తిగా మూసి వేయాలన్నారు. డ్రైన్ల వెంబడి ఉండే మంచినీటి పైపులైన్లు లీకేజి లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆధికారులను ఆదేశించారు.గోదావరి,కృష్ణా నదులకు వరత ప్రవాహం పెరుగు తున్నం దున ఆయా నదుల పరి వాహక ప్రాంతాల జిల్లా కలెక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు ప్రజ లను అప్ర మత్తం చేయాలని సిఎస్ విజయా నంద్ ఆదే శించా రు. రానున్న 3రోజుల వర్షా లు, భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి,ఆర్టీజిఎస్ సిఈఓ మరియు ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివిధ నదుల్లో ప్రస్తుతం వరదనీటి ప్రవాహం,వివిధ రిజర్వాయర్లతో నీటి ప్రవాహం రానున్న రెండుమూడు రోజులకు సంబంధించిన వాతావరణ ముందస్తు సమాచారం వివరాలను సిఎస్‌కు వివరించారు.

# తిరుమల సమాచారం

## ముత్యపువాహనంలో మలయప్ప



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా ,కొలిచిన వారిని చల్లగా చూసే భగవంతుడుగా కీర్తింపబడుతున్నాడు. దేవదేవుడు శ్రీవారికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో శుక్రవారం రాత్రి మలయప్ప స్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగి భక్తులనుకటాక్షించారు. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత రాత్రి వాహనమండపంవద్ద ముత్యపుపందిరిపై వేంచేపుచేశారు. ఇక్కడ అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. అనంతరం స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢ వీధుల్లో విహరిస్తూ భక్తులనుకటాక్షించారు. ముత్యాలు విలువైనవి.చల్లదనాన్ని ప్రసాదిస్తాయి. తెల్లనికాంతులీనుతుంటాయి. ఏడుకొండలవాడా గోవిందా అంటూ భక్తులు నామస్మరణలుచేశారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## బ్రహోత్సవాల్లో భక్తులకు
# నృత్యాల నయనానందం



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాత వార్తప్రతి నిధి:** సప్తగిరులపై మొదలైన శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో స్వామి వారి వాహనసేవల ముందు పలు రకాల కళారూపాలు అటు మలయప్పకు ఇటు భక్తులకు నయనానందంగా మారాయి. బ్రహ్మోత్స వాల్లో మొత్తం 28 రాష్ట్రాల నుండి కళాకారులు తమ సాంప్రదాయ కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. ఆద్యంతం ఆకర్షణీయంగా మారింది. భక్తులను ఉత్సాహపరిచేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం సింహవాహనసేవలో 9రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాలు తమ వైభవాన్ని మరింతగా చాటారు. తెలంగాణ,గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, ఝార్ఖండ్ ,అస్సాం ,పశ్చిమబెంగాల్ ఇలా అనేక రాష్ట్రాల కళాప్రదర్శనలు భక్తులకు అనుభూతిని కలిగించాయి.

## స్వదేశీ పరిజ్ఞానంతో బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్క్
### - నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ



మీడియాకు వివరాలు తెలుపుతున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** భారతదేశవ్యాప్తంగా శనివారం నాడు బిఎస్ఎన్ఎల్ స్వదీశీ పరిజ్ఞానంతో రూపొందించిన 4జి నెట్వర్క్ ను భారత ప్రధాని మోదీ ప్రారంభిస్తారని బిఎస్ఎన్ ఎల్ అధికారులు తెలిపారు. దీనిని త్వరలో సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ ద్వారా 5జిగా మార్చవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ కింద బిఎస ్ఎన్ఎల్ 4జి సేవలు దేశవ్యాప్తంగా 92,600 సరికొత్త 4జి సైట్స్ మరియు డిబిఎన్ ఆర్ధిక మద్దతు ద్వారా నిర్మితమై 26,707 మారుమూల గ్రామాలకు 4జి సేవలు అందించే 14,180 సైట్స్‌ను అక్టోబర్ 27న ప్రధానమంత్రి ప్రారంభిస్తారన్నారు. హిమాలయాల నుండి ద్వీప భూభాగముల వరకు అత్యంత భద్రత, అందుబాటు ధరలతో పటిష్టమైన కనెక్టివిటీని అందిస్తున్నామన్నారు. 2024-25లో ఏపి సర్కిల్‌లో రు.1086 కోట్లు ఆర్జించిందన్నారు. అలాగే పలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేసి లోన్‌ఫ్రీ సంస్థగా బిఎస్ఎన్ఎల్ ఏర్పడుతుందన్నారు. దీంతో పాటు ప్రకృతి విపత్తులైన హుద్‌హుద్, తిత్లి సమయాల్లో, పుష్కరాల సమయంలో నిరంతరాయ సేవలందించామన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రౌండ్ ఆప్టికల్ ఫైబర్‌ను నిర్మించుకుని వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తున్నామన్నారు. దేశంలోనే అతిపెద్ద లాండ్‌లైన్ నెట్వర్క్ ఉన్న తమ సంస్థ టెలికాం పరిశ్రమలో సాంకేతిక వృద్ధి, టారిఫ్ వంటి సవాళ్ళను అధిగమించి మారుమూల గ్రామాలకు సైతం బిఎస్ఎన్ విస్తరించి సేవలందిస్తోందన్నారు. లాండ్‌లైన్ సాంకేతికత సిల్వర్ జుబ్లి ఉత్స వాలకు సిద్దమయిందన్నారు.

## సింహవాహనంపై యోగ నరసింహుడు



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** యోగనరసింహస్వామి అలంకారంలో అనంతతేజోమూర్తి ఏడుకొండల వేంకటేశ్వరుడు సింహవాహనాన్ని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. సప్తగిరులపై జరుగుతున్న గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో మూడవరోజు శుక్రవారం ఉదయం మలయప్పస్వామి యోగనరసింహుడు అలంకారంలో భక్తులనుబ్రోవడానికి వచ్చానంటూ దర్శనభాగ్యమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతు అందుకున్న యోగనరసింహుడు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించాడు.దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను,నా వాహనంసమానప్రయత్నంలో వుంటామని ఈ సింహానోత్స వం ద్వారా శ్రీనివాసుడు నిరూపించారు. ఆలయంలో యోగనరసింహుడు యోగముద్రలో వున్నాడు. తిరుమలదారిలో లక్ష్మీనరసింహుడై వున్నాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి,సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ దంపతులు, మాజీ సిఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు బోర్డుసభ్యులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వేళ గోవిందుని సేవలో బంగారుభక్తుడు - భారీగా ఆభరణాలధారణ

**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిపై ఏకంగా ఆరుకిలోల బంగారు ఆభరణాలు ధరించి ఓ భక్తుడు స్వామివారి బ్రహ్మోత్స వాల వేళ తిరుమలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. హైదరాబాద్‌కు చెందిన హోఫ్ ఫౌండేషన్ ఛైర్మన్ విజయకుమార్ శుక్రవారం ఉదయం ఇలా బంగారు ఆభరణాలు ధరించి రావడంతో ఆలయం వెలుపల ఆయన్ను చూసేందుకు ,ఫోటోలు తీసుకునేందుకు భక్తులు ఎగబడ్డారు. బ్రహ్మోత్స వాల సమయంలో భక్తుల రద్దీతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ఆయన మెడలో భారీ బంగారు గోలుసులు, చేతులకు కడియాలు, ఉంగరాలతో స్వామివారి సేవలోపాల్గొన్నారు. ఆలయమాఢవీధుల్లో కనిపించాడు. భక్తులు ఒకింత ఆశ్చర్యం చెందారు.

# రెండు రోజులుగా పలుచగానే మాడవీధుల గ్యాలరీలు
## - వాహనసేవల వీక్షణకు తగ్గిన భక్తులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలలో రోజూ స్వామివారికి సేవలు, కైంకర్యాలు, ఉత్స వాలు జరిగినా ఏడాదిలో తొమ్మిది రోజులు జరిగే బ్రహ్మోత్స వాలకు అశేష సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. స్వామివారి వాహనసేవలు మొదలైనరోజు నుండి ఐదవరోజు గరుడవాహనసేవ,ఏడవరోజు ఉదయం రథోత్స వం, చివరిరోజు చక్రస్నానం మహోత్స వ వేడుకలకు భారీగానే భక్తులు ఉంటారు. తిరుమల ఆలయ నాలుగుమాఢవీధుల్లో గ్యాలరీల్లో దాదాపు 1.80లక్షలమంది భక్తులు వాహనసేవలు వీక్షించే ఏర్పాట్లు ,అవకాశం ఉంది. అయితే గత రెండురోజులుగా మాఢవీధుల్లోని గ్యాలరీలు పలుచగా మారాయి. తిరుమలకు వచ్చే భక్తులు సంఖ్య కూడా సాధారణరోజుల్లాగే 80వేలమంది వరకు ఉంది. బ్రహ్మోత్స వాలు మొదలైన 24వతేదీ భక్తుల సంఖ్య గమనిస్తే 58,628మంది, 25వతేదీ 67వేలమంది, 26వతేదీ సాయంత్రం వరకు 36వేలమంది భక్తులు మూలవిరాట్టును దర్శనం చేసుకోగలిగారు. గ్యాలరీల్లో ఉండే భక్తులే స్వామివారిని దర్శించుకోవడం విశేషం. బ్రహ్మోత్స వాల్లో వాహనసేవల వీక్షణకు భక్తులు తగ్గడంపై టిటిడి అధికారులు కూడా పునరాలోచనలో పడ్డారు. ఓ వైపు దసరా సెలవులు కూడా కొనసాగుతున్నాయి. మరో వైపు ఈ ఏడాది సుమారు 18.50కోట్ల రూపాయలు వ్యయంచేసి బ్రహ్మోత్స వ భక్తులను ఆకట్టుకునే విధంగా ఏడుకొండలపై 9.50కోట్ల రూపాయలతో సివిల్ ఇంజనీరింగ్ పనులు, ఇది వరకు ఎన్నడూలేనంతగా భారీ ఎత్తున ,సర్వాంగసుందరంగా 5.50కోట్ల రూపాయలతో విద్యుద్దీపాలంకరణలు, దాతల విరాళాలతో 3.50కోట్ల ంో ా ఎా య ్ ు ల ు పుష్పాలంకరణలు చేపట్టారు. ఇవంతా అద్భుతంగా కనువిందుచేన్నాయి. అయినా భక్తులు ఉత్సాహం చూపకపోవడం వెనుక టిటిడి భద్రత అధికారులఅత్యుత్సా హం తీరు పై విసిగిపోయారా?లేక సకల సౌకర్యాలు కల్పించినా ...జనవరిలో జరిగిన తొక్కిసలాట ఘటనతో భయపడ్డారా?అనేది మాత్రం సమాధానాలు లేనివే. మరీ ఈ ఏడాది తిరుమలఅంతటా కన్నులపండువగా శోభాయమానంగా అలంకరించారు. గ్యాలరీల్లో సకల సౌకర్యాలు కల్పించారు. శుక్రవారం ఉదయం సింహవాహనసేవకు స్వామివారి రాకముందు ఉత్తరమాఢవీధి గ్యాలరీలు పూర్తిగా భక్తులు లేక ఖాళీగా కనిపించడం,

పడమర మాఢవీధిలోని గ్యాలరీల్లో అంతంతమాత్రంగా భక్తులు ఉండటం కనిపించింది.

తూర్పుమాఢవీధి, దక్షిణమాఢవీధి గ్యాలరీల్లో భక్తులు అంతంతమాత్రంగానే వాహనసేవ వీక్షించారు. మరీ నేడు (శనివారం)పెరటాసి మాసం రెండవవారం, రేపు(ఆదివారం) రాత్రికి గరుడ వాహనసేవకు భక్తులు తరలి వస్తారని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి.

## వేంకటేశ్వరస్వామి దర్శనం సకలశుభకరం
### - సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ



**తిరుమల,సెప్టెంబర్ 26 ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని బ్రహ్మోత్స వాల వేళ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రార్ధించినట్లు చెప్పారు. జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు శుక్ర వారం ఉదయం నైవేద్యాల విరామ సమయంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ స్వాగతం పలికారు. తొలుత ఆలయంలో ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు. అనంతరం ఆయన సింహవానసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సాయిబాబా శతజయంతి సందర్భంగా ధర్మవరం ఎక్స్ ప్రెస్ హిందూపురం వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్స వాల సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మచిలీపట్నంధర్మవరంమచిలీపట్నం మధ్య నడుపు తున్న ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను హిందూపురం వరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్ట పర్తిలో నవంబర్ 23న జరిగే సత్యసాయి శతజయంతి ఉత్స వాలు జరుగనున్నాయి. ఈనేపథ్యంలో యాత్రికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం మచిలీపట్నం నుండి ధర్మవరం వెళ్ళే నెంబర్ 17215 రైలును నవంబర్ 20 నుంచి 26 వరకు,

అలాగే ప్రస్తుతం ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్ళే నెంబర్ 17216 రైలును నవంబర్ 21 నుంచి 27 వరకు హిందూపురం వరకు పొడిగించింది.

# సినీ రంగంలో దిగ్గజం చిరంజీవిపై అహంకార వ్యాఖ్యలు తగవు
## బాలకృష్ణ వ్యాఖ్యలపై తోట త్రిమూర్తులు మండిపాటు

**కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రభాత వార్త):** సినీరంగం లో దిగ్గజం లాంటి చిరంజీవి పై బాలకృష్ణ అహంకార పూరిత వ్యాఖ్యలు సిగ్గుచేటని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపడ్డారు. శాసన సభ సాక్షి గా సినీనటుడు బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, చిరంజీవి లపై చేసి న వ్యాఖ్యలను ఖండించారు. ఆయన మాట్లా డుతూ బాలకృష్ణ మాటలు ఈ రాష్ట్రం అంతా చూసారన్నారు. అహంకార పూరిత వ్యాఖ్యలు బాలకృష్ణ చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. బాలకృష్ణ అధికార మదంతో ఈ వ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు.చిరంజీవి తత్వం ఏమిటో తెలిసి కూడా ఇలా వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు.మూడు సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికైన బాలకృష్ణ కు సభా మర్యాదలు తెలియదా అంటూ ప్రశ్నించారు. సభలో లేని, అసలు సంబంధమే లేని చిరంజీవి పేరు ఎలా ఎత్తారని ధ్వజమెత్తారు. చిరంజీవి చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరిని ఎంతో మర్యాద తో మాట్లాడతారని పేర్కొన్నారు. చిరంజీవిని ఆనాడు జగన్ అవమానించారని చంద్రబాబు సైతం విమర్శించారని ఈ రోజు చిరంజీవి విడుదల చేసిన లేఖ చూస్తే ఆనాడు ఏం జరిగిందో ఇట్టే అర్థమోతుందని వివరించారు. సినీరంగ దిగ్గజం చిరంజీవిని వీడూ వాడు అనడం ఎంత మాత్రం సరి కాదన్నారు. దీనికి వంత పాడినట్లు కామినేని శ్రీనివాస్ వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు.బాలకృష్ణ జగన్ ను సైకో అన్నారని సైకో ఎవరో అందరికి తెలుసన్నారు. బాలకృష్ణ కంటే పెద్ద సైకో ఎవరని ప్రశ్నించారు.అప్పట్లో నిర్మాత బెల్లంకొండ పై తుపాకీ తో కాల్పులు జరిపి అనంతరం పిచ్చి వాడినని సర్టిఫికెట్ ఎవరు తెచ్చుకున్నారో తెలుసుకొని మాట్లాడాలని ఆ కేసు నుండి బయట పడేందుకు ఆయన ఏమి చేశారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.అధికారం శాశ్వతమని భావించి విర్రవీగొద్దని హెచ్చరించారు. సమయం వచ్చినపుడు రాష్ట్ర ప్రజలు దీనికి సరైన సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. చిరంజీవి వ్యాఖ్యలకు తీవ్ర పరిణామలు ఉంటాయని హెచ్చరించారు.

ఇవి తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు.ఈ చర్చ జరిగే సమయంలో స్పీకర్ వాటిని రికార్డుల నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించి ఉంటే సమంజసంగా ఉండేదన్నారు. స్పీకర్ గౌరవం పెరిగేదన్నారు. ఇటు వంటి దురదృష్టకర ఘటనలు పునరా వృత్తం కాకూడదని కోరుకుంటున్నానని చెప్పారు. చిరంజీవికి బాలకృష్ణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని దీంతో బాలకృష్ణ గౌరవం మరింత

# మండలిలో ప్రోటోకాల్ రగడ

**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** శాసన మండలిలో గందరగోళం నెలకొంది. మండలి చైర్మన్ మోషేన్ రాజు ని కూటమి ప్రభుత్వం అవమానించిందంటూ వైసీపీ సభ్యులు నిరసన వ్యక్తంచేశారు.చైర్మన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విపక్షనేత బొత్స సత్య నారాయణ మాట్లాడుతూ మండలి చైర్మన్ ను తరచు అగౌరవ పరుస్తున్నారని మండి పడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో క్యాంటిన్ భవనం ప్రారంభోత్స వంలో మండలి చైర్మన్ పేరు పెట్టలేదని విమర్శించారు. ప్రారంభోత్స వానికి రావాలని మండలి చైర్మన్‌ను కనీసం పిలువ లేదని ఆరోపించారు. ఇక్కడ వ్యవస్థ ముఖ్యం వ్యక్తులు కాదన్నారు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు మండలి చైర్మన్‌ను ఆహ్వా నించలేదన్నారు. సభా నాయకుడైన సీఎం సభకు వచ్చి జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ తాను చైర్మన్ సీట్లో ఉండగా తనపై చర్చ జరగడం ఇష్టంలేదన్నారు.చైర్మన్ స్థానంలో ప్యానల్ స్పీకర్‌ను కూర్చొబెడతానని అన్నారు.వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో ఈ అంశంపై స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు మాట్లా డుతూ చట్టసభలపై మాకు అపారగౌరవం ఉందని,మండలి చైర్మన్‌ను అవమానించారనడం సరైంది కాదన్నారు.ఆహ్వాన పత్రికలో మండలి చైర్మన్ పేరు లేకపోవడానికి కారణాలు తెలుసు కుంటామని సభలో జరిగే అంశాలకు సీఎం చంద్రబాబుకు సంబంధం లేదన్నారు. మోషన్ రాజు తిరుపతి సభకు రానన్నారని, అధికారులు ఈ విషయం చెప్పారన్నారు. దీనిపై చైర్మన్ మోషన్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టించకండి అంటూ చైర్మన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

# కరెన్సీనోట్లతో శ్రీమహాలక్ష్మీ దేవి అలంకారం

**తిరుపతి,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతి నిధి:** దేవీ నవరాత్రుల్లో భాగంగా మొగిలిచెర్లలోని దత్త మందిరంలో కొలువైన దుర్గామాత శుక్రవారం ఉదయం శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంలో దర్శన మిచ్చారు. అమ్మవారిని పూర్తిగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. జగన్మాత మహాలక్ష్మీ అవతారంలో దుష్టసంహారం చేసి లోకాలను కాపాడారు. ధన,ధాన్య, ధైర్య, విజయ,విద్య, సౌభాగ్య, సంతాన,గజలక్ష్మీరూపాల్లో అష్టలక్ష్ములుగా అమ్మ వారు దర్శనమిస్తారు. నెల్లూరుజిల్లా లింగ సముద్రం మొగిలిచెర్లలోని దత్తేత్రేయ మందిరంలో దుర్గామాతకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్, పవని విష్ణుకౌశిక్, అర్చకులు ప్రత్యేక నివేదనలు సమర్పించి భక్తులకు పంపిణీచేశారు.


**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**ape-Procurement Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of Various types of MCCBs through ape-Procurement. For further details please visit **www.apeprocurement.gov.in**.

**GeM Tender Notice**
Tenders are invited from APEPDCL for supply of 63 kVA & 25 kVA DTRs through GeM Portal. For further details please visit **https://gem.gov.in/ Phone No.: 0891-2582302, 303, Email: cgm_pmm@apeasternpower.com**

Advt-92 **Sd/- Chief General Manager /P&MM (FAC)**



పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
**అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్** డి.నెం.9-13-45/2/91. 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వీఐపీ రోడ్డు, విశాఖపట్నం-530003. ఇ-మెయిల్ : CS8333@pnb.co.in

**ఉద్దేశించిన అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :
1) **శ్రీమతి దోమ మహతి,** డి.నెం.5-52, ఆర్ ఆర్ నగర్, ఈదరపల్లి గ్రామ పంచాయితీ, అమలాపురం రెవెన్యూ గ్రామం & మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533201.
2) **శ్రీ తిరుమాని రామారావు,** డి.నెం.5-52, ఆర్ ఆర్ నగర్, ఈదరపల్లి గ్రామ పంచాయితీ, అమలాపురం రెవెన్యూ గ్రామం & మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533201.

**డియర్ సర్/మేడమ్,**

**విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు జారీ చేసిన **తేది.15.05.2025** నాటి నోటీసు మరియు **తేది.17.09.2025** న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన **తేది.17.09.2025** నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

**తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు**

తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం ఎస్ఆర్ఓ, అమలాపురం మండలం, ఈదరపల్లి గ్రామ పంచాయితీ, ఆర్.ఆర్. నగర్ ఏరియా, అమలాపురం రెవెన్యూ గ్రామం, ఆర్ ఎస్ నెం.145/1 నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 0-04 ½ సెంట్లులోని ముందుగా అమ్మబడిన విస్తీర్ణం 181.60 చ॥గ॥లు మినహాయించిన తరువాత మిగిలిన విస్తీర్ణం 36.3 చ॥గ॥లులోని జిరాయితీ మెట్ట మరియు ఆర్.ఎస్ నెం.145/2 లోని మరొక విస్తీర్ణం 60.5 చ॥గ॥లు, మొత్తం 96.8 చ॥గ॥లు, వాస్తవ ఫీల్డ్ కొలత ప్రకారం మొత్తం విస్తీర్ణం 136.87 చ॥గ॥లుకు సమానమైన 114.42 చ॥మీ॥లు భూమి మరియు బిల్డింగ్. **ఆస్తి హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** రెముల్ల గంగాధరం గారి స్థలం, **పడమర :** వాసంశెట్టి సూర్యా రావు గారి స్థలం, **ఉత్తరం :** పడవల షణ్ముఖ వీర గణపతి రావు గారి స్థలం.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా **రూ.30,83,984.63 (అక్షరాల ముప్పై లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే)** బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 24.09.2025
ప్రదేశం: విశాఖపట్నం

నం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్


# ధర్మవరం ఎక్స్‌ప్రెస్ హిందూపురం దాకా పొడిగింపు
## సత్యసాయి జయంతి స్పెషల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న అర్హులైన నాన్‌గెజిటెడ్ సిబ్బందికి శనివారం బోనస్ చెల్లించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ లో పనిచేస్తున్న 13 వేల మందికి పైగా రైల్వే ఉద్యోగులకు గత 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.24.13 కోట్ల రూపాయల బోనస్ ను చెల్లించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రతిఏటా దసరా పండుగ సమయంలో రైల్వేలో పనిచేసే నాన్‌గెజిటెడ్ సిబ్బందికి ఉత్పాదకతతో కూడిన బోనస్ చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. దసరా పండుగ సందర్భంగా రైల్వే సిబ్బందికి బోనస్ ను మంజూరు చేస్తూ కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదముద్ర వేయడంతో, రైల్వేబోర్డు డిప్యూటీ డైరెక్టర్ మనోజ్ కుమార్ బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను ( ఆర్ బి ఇ నెంబర్. 101/2024, తేదీ 2409 2025) జారీచేసారు. దీంతో జోనల్ అధికారులు, గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం యు.సుధాకర్ ల ఆదేశాల మేరకు డి పి ఓ కోఆర్డినేషన్ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్, సీనియర్ డి ఎఫ్ ఎం వై.సందీప్ ల అధ్వర్యంలో బోనస్ చెల్లింపులకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది రైల్వేలోని వివిధ విభాగాలకు చెందిన 151 బిల్ యూనిట్ లలో పనిచేస్తున్న దాదాపు 13 వేల 783 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్ల,13 లక్షల,65 వేల, 629 రూపాయల బోనస్ చెల్లించేందుకు పర్సనల్, అకౌంట్స్ విభాగాల ప్రత్యేక సెల్స్ సిబ్బంది రేయింబవళ్ళు పని చేస్తున్నారు.

## స్కేటింగ్ క్రీడాకారిణికి అభినందనలు


చైత్రదీపికకు ప్రశంసాపత్రం అందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నర్సీపట్నంకు చెందిన స్కేటింగ్ క్రీడా కారిణి పి.చైత్రదీపిక శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఇటీవల ఆస్ట్రేలియాలోని మోంట్ వారెన్‌లో జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో చైత్రదీపిక భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో పేర్ స్కేటింగ్, ఇన్‌లైన్, కపుల్ డాన్స్ విభాగాల్లో బంగారు పతకం సాధించి, మూడు బంగారు పతకాలు గెలుచుకుంది. ఈ విజయాలతో దేశానికి అంతరా జ్జతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించి దేశానికి పేరుప్రతిష్టలు తెచ్చినందుకు చైత్రదీపికను అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వపడేలా చేయాలని ఆకాంక్షించారు. చైత్రదీపికకు ప్రశంసా పత్రం అందజేసారు.



## వేడి పాల పాత్రలో పడి
# చిన్నారి మృతి

**- బుడి బుడి అడుగులతో సందడి చేసేచిన్నారి**

**- బాలిక మృతిని జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు**

**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** బుడి బుడి అడుగులు వేస్తూ ఇల్లంతా తిరుగూ సందడిచేసే చిన్నారి మృతిచెందడం బాధాకరం. నీకు అప్పుడే నిండు నూర్లే నిండాయా అంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెల్లితే అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సేవా సుప్రీం ఏజెన్సీ కింద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి కుమార్తె అక్షిత (17 నెలలు) గురుకుల పాఠశాలలో ఆడుకుంటూ కిచెన్‌లోకి వెళ్లి విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన వేడిపాల పాత్రలో పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తల్లి కృష్ణవేణి గమనించి చిన్నారిని బయటకు తీసి అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చిన్నారికి మెరుగైయిన చికిత్స కొరకు కర్నూల్‌కు రెఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారి మృతికి కారణమైన గురుకుల సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# వర్సిటీల్లో రాజకీయాలొద్దు!

**● అలా చేస్తే కఠిన చర్యలు ● ఏయూలో విద్యార్థుల ఆందోళన సరికాదు**

**● క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడమేంటి? ● విద్యాశాఖ మంత్రి లోకేష్ మండిపాటు**



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థి మృతి చెందడంతో ఉద్రిక్తత నెలకొంది... నిన్నటి నుండి విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారు... వీసీ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థి మృతిపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. వర్సిటీలో రాజకీయాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నిన్న ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని తెలిపారు. అయితే, అంబులెన్స్‌లో తీసుకెళ్ళినా కాపాడలేక పోయారని అన్నారు. కానీ, కొందరు ఉద్దేశ్యపూర్వకంగా క్లాస్‌లు జరుగకుండా అడ్డుకోవడం సరికాదని హితవు చెప్పారు. విద్యాలయాల్లో రాజకీయ జోక్యం ఉండకూడన్నారు. ఆంధ్రా యూనివన్సిటిని టాప్- 100లో ఉంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు లోకేష్. ప్రభుత్వం ఎలాంటి చర్చలకైనా సిద్ధంగా ఉందని, అంతేకానీ వైస్ ఛాన్సిలర్‌లను ఇబ్బంది పెట్టడం, ఆటంకాలు సృష్టించడం సరికాదన్నారు. అలా కాకుండా రాజకీయం చేస్తామంటే కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. కొన్ని విశ్వవిద్యాలయాల్లో జరిగిన అవకతవకలపై కమిటీ వేస్తాం. 100 రోజుల్లోపు రిపోర్ట్ తెప్పించి యాక్షన్ తీసుకుంటామని మంత్రి లోకేష్ ప్రకటించారు. కాగా బిఇడి సెకండ్ ఇయర్ విద్యార్థి మణికంఠ మృతి పట్ల విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు గురువారం రాత్రి వీసీ చాంబర్‌లోకి చొచ్చుకొని పోయి రచ్చరచ్చ చేశారు. శుక్రవారం రోజు యూనివర్సిటీ బంద్‌కు విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. అందులో ఈ రోజు పరీక్షలు, క్లాస్‌లు బహిష్కరించి ఆందోళనకు దిగారు. అయితే, విజయనగరానికి చెందిన వింజమూరి వెంకటసాయి మణికంఠ అనే 25 ఏళ్ళ విద్యార్థి యూనివర్సిటీలో బీఈడీ రెండో సంవత్సరం చదువుతూ క్యాంపస్‌లోని శాతవాహన హాస్టల్‌లో ఉంటున్నారు. గురువారం ఉదయం వాష్‌రూంలో జారిపడ్డారు. విద్యార్థులు వెంటనే వర్సిటీ ఆవరణలో ఉన్న డిస్పెన్సరీకి ఫోన్ చేసి అంబులెన్స్‌ను రప్పించినా ప్రాణాలు కాపాడలేకపోయారు. తనకు ఊపిరి అందడం లేదని, ఆక్సిజన్ పెట్టాలని మణికంఠ కోరారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ఆ తర్వాత కేజీహెచ్‌కు తీసుకువెళ్ళారు. కానీ, అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థులు అప్పటి నుంచి ఆందోళన చేస్తున్నారు.

## శ్రీకాళహస్తిలో పరిశ్రమలు మస్తు... ఉపాధి శూన్యం



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్ర నియోజకవర్గంలో పరిశ్రమలు లెక్కలేనన్ని ఉన్నాయని అయితే స్థానికులకు ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగా ఉన్నాయని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శుక్రవారం శాసనసభ ప్రశ్నల సమయంలో ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో సుమారు 100 పరిశ్రమలకు పైగా పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇదో పారిశ్రామిక హబ్‌గా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అయితే ఇక్కడి పరిశ్రమల్లో పొరుగు రాష్ట్రాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయని, కానీ స్థానికులకు ఉపాధి రావటం లేదని దాంతో ప్రజలు తనను నిలదీస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. అపాచి లాంటి పరిశ్రమలు ఎందుకో పునాది రాళ్ళకే పరిమితమయ్యాయని సుధీర్‌రెడ్డి వివరించారు. రూ.6 వేల కోట్లతో చేపట్టిన మన్నవరం భెల్ ప్రాజెక్టు మూతపడిందన్నారు. ఆ స్థలాన్ని ఇతర పరిశ్రమలకు కేటాయిస్తే కొత్త పరిశ్రమలు వస్తాయని సుధీర్‌రెడ్డి ప్రస్తావించారు.

అలాగే నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రస్తావించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుద్ధ్య కార్మికుల కొరత, గ్రీన్ అంబాసిడర్లకు 6నెలల జీతాలు ఇవ్వటం లేదని, రైతులకు అవసరమైన యూరియా అందించటంలో కొందరు డీలర్లు కాంప్లేక్సు ఎరువుల పేచీ పెడుతున్నారని ప్రస్తావించారు.




## మహాలక్ష్మీ అలంకారంలో ముత్యాలమ్మ తల్లి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని మహాలక్ష్మీ అలంకారంలో కరెన్సీ నోట్లతో ముస్తాబు చేసారు. ఈ అలంకారాలు చూడటానికి ఇట్టే ఆకట్టుకునే రీతిలో ఉన్నాయి. కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు అమ్మవారి మూలవిరాట్టుకు మహాలక్ష్మీ అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం మహిళా భక్తులను ఆకట్టుకుంది. ముత్యాలమ్మ ఆలయం, ముత్యాలమ్మ గుడి వీధిలోని ఏడుగంగమ్మల ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో రెండేళ్ల తరువాత భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. వీరికి తగ్గట్లు ఆలయాధికారులు ఏర్పాట్లు చేసారు.

## 28న మెగా కార్నివాల్ వాక్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఈ నెల 28న మెగా కార్నివాల్ వాక్‌తో పాటు దుర్గమ్మ ఉత్సవ రథయాత్రకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో మూడు వేల మంది కళాకారులు 30 రకాల ప్రదర్శనలిస్తారు. 28నసాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు బందరు రోడ్డు లోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు సుమారు 2.8 కిలోమీటర్ల మేర రథయాత్ర సాగనుంది. రహదారి పొడవునా 30 కళారూపాలతో 250 వరకు ప్రదర్శనలిస్తారు. ఈ సమయంలో హెలికాప్టర్‌తో పూలు జల్లుతారు. దారి పొడవునా లేజర్ లైటింగ్, బాణసంచా వెలుగులు ఆకట్టుకోనున్నాయి. ఇంత మంది కళాకారులు కళారూపాలతో రథయాత్ర జరగనుండటం విజయవాడ చరిత్రలో మొదటిసారి. ఒకే కార్యక్రమంలో వెయ్యి మంది డప్పు కళాకారుల విన్యాసాల ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాక దాదాపు ఖరారైంది. మరుగున పడుతున్న మన కళలకు జవసత్వాలు తీసుకురావడమే విజయవాడ ఉత్సవ్ ధ్యేయమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్, విజయవాడ ఉత్సవ్ నిర్వాహక సభ్యుడు పట్టాభిరాం తెలిపారు.

# దేవుడి సొమ్మును దోచినోళ్లను శిక్షించండి

**● టిటిడి పరకామణలో వేల కోట్ల దొంగతనం ● రవికుమార్ నుండి టిటిడి మాజీ చైర్మన్ భూమన, తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు ● సిట్‌తో దర్యాప్తు చేయించాలి ● ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**గండేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):** వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో సంచలన ఆరోపణలు చేశారు. పరకామణిలో సివి రవికుమార్ 29 ఏప్రిల్ 2023న దొంగిలించిన ఘటన సీసీ ఫుటేజీ ద్వారా రెడ్ హాన్డెడ్‌గా పట్టుకున్నారని, విచారణలో రూ.200 కోట్ల మేర భారతీయ కరెన్సీ ఇదేవిధంగా దొంగిలించాడు అన్నది నిర్ధారణ అయిందని జ్యోతుల నెహ్రూ అన్నారు. 29 ఏప్రిల్ 2023లో పరకామణి కాంప్లెక్స్‌లో జరిగిన దొంగతనం 100 యూఎస్ డాలర్లు కంప్లైంట్‌లో వైవి సతీష్ కుమార్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దొంగతనం జరిగిన రోజే తిరుపతి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని అదే కంప్లైంట్ 9 సెప్టెంబర్ 2023న లోక్ అదాలత్‌లో రాజీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక దొంగతనం కేసులో రాజీ చేయడం తానెక్కడా చూడ లేదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. స్వామి వారి హుండీని వైసిపిలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. టిటిడిలో దోచుకున్న సొమ్ము తాడేపల్లి



ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలు చేరాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సిట్ విచారణకు ఆదేశించాలని కోరారు. జగన్ ప్రభుత్వంలో టిటిడిలో సివి రవికుమార్ దగ్గరనుండి భూమన కరుణాకర్ రెడ్డికి ఉన్నతాధికారులుగా పనిచేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని ఆరోపణలు గుప్పించారు. సీబీసీఐడీ నివేదికలో టిటిడిలో గత వైసిపి పాలనలో వేలాది కోట్లు కొట్టేశారని, ఐదు సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులు కొన్నారని, దాదాపు 200 కోట్ల రూపాయలు ఆస్తులను సివి రవికుమార్ ఒక్కడే సంపాదించారని ఇంకా ఇలాంటి వారు ఎందరో ఉన్నారని పేర్కొన్నారు. పరకామణిలో గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవకతవకలు చేసినట్టు వారే ఒప్పుకుని స్టేట్‌మెంట్లు ఇచ్చారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. దేవుడు సొమ్మును దోచేసిన వారందరినీ సిట్ విచారణలో దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని కోరారు.

# బాలయ్య వ్యాఖ్యలపై రగడ

**● రాజకీయ నేతల మాటల యుద్ధం ● హీరోల అభిమానుల నిరసనలు ● వివాదానికి కేంద్ర బిందువుగా హిందూపురం ఎమ్మెల్యే వ్యాఖ్యలు**



**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి. జగన్‌ను ఉద్దేశించి సైకోగాడు అనడం, చిరంజీవిని అవమానించారనడం ఈ కూటమి ప్రభుత్వంలో కూడా తనకు గౌరవం ఇవ్వలేదనడం ఇప్పుడు సంచలనం కలిగిస్తున్నాయి.

జగన్ అధికారంలో ఉన్నప్పుడు సినిమా వాళ్లను అవమానపరిచారనే దానిపై మొదలైన రగడ ఇప్పుడు కూటమిలో కుంపట్లకు కారణమవుతోంది. సినిమా ఇండస్ట్రీలో విభేదాలకు మరింత ఆజ్యం పోసినట్లయింది. దీంతో వీటిని చక్కబెట్టుకోవాల్సిన పరిస్థితి ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు ఏర్పడింది. సినిమా వాళ్లు జగన్‌ను కలిసేందుకు వెళ్లినప్పుడు మొదట ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని, చిరంజీవి గట్టిగా అడగడంతో ఆయన దిగి వచ్చారని అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రస్తావించారు. అయితే బాలకృష్ణ ఈ విషయాన్ని ఖండించారు. అప్పుడెవరూ గట్టిగా అడగలేదన్నారు. అయితే చిరంజీవికి అవమానం జరిగిన మాట మాత్రం వాస్తవం అన్నారు. అయితే చిరంజీవిని అంతమాట అంటావా.. అని ఇప్పుడు మెగాస్టార్ ఫ్యాన్స్ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ మానసికస్థితి సరిగ్గా లేదంటూ వారు కొన్ని ధ్రువీకరణ పత్రాలు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. బాలకృష్ణ వ్యాఖ్యలపై చిరంజీవి తమ్ముడు నాగబాబు కుడా మనస్తాపానికి గురైనట్లు జనసేన వర్గాల సమాచారం. సినిమా ఇండస్ట్రీలో చిరంజీవి, బాలకృష్ణ మధ్య పోటీ దశాబ్దాలుగా ఉంది. ఇప్పుడు కూడా అది కనిపించింది. కూటమి ప్రభుత్వంలో ఎఫ్‌డీసీ సమావేశానికి రూపొందించిన జాబితాలో తనను 9వ స్థానంలో ఉంచడంపైన కూడా బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి ఎలా మర్యాద ఇవ్వాలో తెలీదా అని బాలయ్య ప్రశ్నించారు. ఈ లిస్ట్ ఎవడు రెడీ చేశాడంటూ మంత్రి కందుల దుర్గేశ్‌ను అడిగినట్లు కూడా ఆయన చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టింది. ప్రస్తుత సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇది టిడిపి, జనసేన మధ్య విభేదాలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

కూటమి ప్రభుత్వం మరో 10-15 ఏళ్లు కొనసాగాలని అటు పవన్ కల్యాణ్, ఇటు చంద్రబాబు కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాలకృష్ణ కామెంట్స్ సహజంగానే ఆ రెండు పార్టీల మధ్య విభేదాలకు కారణమయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వంలో చిరంజీవి భాగస్వామి కాకపోయినా ఆయన సోదరులు పవన్ కల్యాణ్, నాగబాబు కీలకంగా ఉన్నారు. కందుల దుర్గేశ్ కూడా ఆ పార్టీకి చెందిన వ్యక్తే. ఇప్పుడు వీళ్లందరినీ బాలకృష్ణ చిక్కుల్లో పడేశారు. ఈ చిక్కుముడులను విప్పాల్సిన బాధ్యత ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుపై పడింది. ఈ క్రమంలో తాజాగా బాలకృష్ణ మానసిక స్థితిపై అనుమానం ఉందని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. సినిమా ఫంక్షన్‌లకు 'పుచ్చుకొని' వెళ్ళినట్లు అసెంబ్లీకి వచ్చావా? అని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట తీరు, వ్యవహార శైలి దారుణంగా ఉందన్నారు. నెత్తి మీద విగ్గు, దానిమీద గాగుల్స్, జేబులో చేతులు పెట్టుకుని మాట్లాడతారా? అని ప్రశ్నించారు. మీ స్థాయి ఏంటో జనసేన వారే తేల్చి చెప్పారు. బాలకృష్ణకు బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేయించాలన్నారు. ఆయన మాట తడబడుతూ మాట్లాడుతున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సోషల్ మీడియా కార్యకర్తలపై వేధింపులకు గురు చేస్తున్నారని వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా హెలికాప్టర్లలో తిరుగుతుండటం బాలకృష్ణ చూడలేకపోతున్నాడు. తన బావ చంద్రబాబుతో సమానంగా పవన్ కల్యాణ్ జామర్ కార్లలో తిరుగుతుంటే తట్టుకోలేకపోతున్నాడు. పవన్‌కు చంద్రబాబు ఒంగిఒంగి సలామ్ కొడుతుంటే కుతకుతలాడిపోతున్నాడు. బాలకృష్ణ వల్ల అసెంబ్లీ గేటు దగ్గర కూడా బ్రీత్ ఎనలైజర్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆయన తప్పతాగి కళ్లనెత్తికెక్కి మాట్లాడుతున్నాడు. అసలు సైకో బాలకృష్ణ. పవన్ కల్యాణ్‌ను చూసి తట్టుకోలేని సైకో బాలకృష్ణ అంటూ పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలకృష్ణ స్వయంగా నాతో ఫోన్లో మాట్లాడారు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులపై ప్రమాణం చేసి చెబుతున్నా. దమ్ముంటే నువ్వు నీ తల్లిదండ్రులపై ప్రమాణం చెయ్యి.. అంటూ బాలకృష్ణకు పేర్నినాని సవాల్ చేశారు. నందమూరి తారకరామారావు, బసవతారకం ఎంత గొప్ప వ్యక్తులు. అలాంటి వారి కడుపున పుట్టిన నువ్వు ఇంతలా దిగజారిపోవడం సిగ్గుచేటు. అఖండ సినిమా కోసం బాలకృష్ణ నాకు స్వయంగా ఫోన్ చేశాడు. జగన్ మోహన్ రెడ్డితో అపాయింట్ మెంట్ ఇప్పించండి అని అడిగారు. బాలకృష్ణ ఫోన్ చేస్తే నేనే జగన్ మోహన్ రెడ్డికి విషయం చెప్పాను. వాళ్లు ఏ సాయం అడిగితే అది చేసిపెట్టమని చెప్పిన గొప్ప వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డి అని పేర్ని నాని అన్నారు. వైఎస్సార్ ఎంత సాయం చేశాడో మర్చిపోయావా బాలకృష్ణ..? యావజ్జీవ శిక్ష నుంచి తప్పించుకున్న విషయం గుర్తు లేదా.. మనిషి జన్మ ఎత్తినవాడెవడైనా చేసిన సాయం మర్చిపోతాడా. జగన్‌మోహన్ రెడ్డిని కలవడం ఇష్టం లేకపోతే రావడం మానేయండి, అంతేకానీ ఎందుకు ఈ సైకో మాటలు అంటూ బాలకృష్ణపై పేర్నినాని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో పక్క వైకాంగ్రెస్‌పార్టీ నేతల విమర్శలను టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో తిప్పికొడుతున్నారు. కొందరు బాలకృష్ణ అభిమానులు చిరంజీవి అభిమానులపై సామాజిక మాధ్యమాల్లో ఎదురుదాడి చేస్తున్నారు. రాజకీయంగాను, చలనచిత్ర రంగంలో బాలకృష్ణ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసాయి.


బీసీ ఉద్యోగుల సంఘాల నాయకులతో మంత్రి సవిత

## సివిల్ సర్వీసెస్‌కు ఉచిత కోచింగ్

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్‌లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీస్ అరెస్ట్

**- ఉద్యోగాలిప్పిస్తామంటూ రూ.లక్షల్లో మోసం**



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** విజయవాడలో క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ అని చెప్పి తన పలుకుబడితో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురిని మోసం చేసి లక్షల్లో నగదుగా కాజేసిన నిందితుడిని, అతనికి సహకరించిన అతని తండ్రిని వేదాయపాలెం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు... న్యూ మిలటరీ కాలనీకి చెందిన తూపిలి వినోద్ కుమార్‌ను స్థానిక తెలుగు గంగ కాలనీ ఎదురుగా ఉన్న రాయల్ రెసిడెన్సిలో నివసించే దేవళ్ల సాయికృష్ణ అనే వ్యక్తి తాను విజయవాడ క్రైమ్ బ్రాంచ్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పరిచయం చేసుకున్నాడు. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్న వినోద్ కుమార్‌కు తన పలుకుబడితో అటవీ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన వినోద్ కుమార్ పలు దఫాలుగా రూ.10 లక్షలకు పైబడి నగదు అందజేశాడు. ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో సాయికృష్ణ గురించి వాకబు చేయగా అతను పోలీస్ డిపార్ట్మెంట్‌కు చెందిన వ్యక్తి కాదని తెలియడంతో మోసపోయానని గ్రహించి వేదాయపాలెం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు ఈ నెల 24వ తేదీ ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన వేదయపాలెం స్టేషన్ సీఐ కె శ్రీనివాసరావు విచారణలో ఇదే తరహాలో సాయికృష్ణ పలువురిని ఉద్యోగాల పేరుతో మోసం చేసి రూ.51 లక్షలు నగదు తీసుకున్నట్లు వెల్లడైంది. సాయికృష్ణ తండ్రి తూపిలి పోలయ్య సహకారంతోనే సాయికృష్ణ ఇటువంటి మోసాలకు పాల్పడ్డాడని, మోసం ద్వారా సంపాదించిన నగదును పోలయ్య బ్యాంకు ఖాతాలో ఉంచుతూ స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితులిద్దరిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుండి డూప్లికేట్ పోలీస్ ఐడి కార్డు, వైద్యుడి పేరుతో డూప్లికేట్ ఐడి కార్డు, పోలీస్ అధికారులు ధరించే యూనిఫామ్, సాక్సులు బ్యాడ్జీలు, బీఎండబ్ల్యూ కారు, ఒక స్కూటీ, రెండు ఖరీదైన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తక్కువ సమయంలో పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన వేదయపాలెం సిఐ కె శ్రీనివాసరావు, ఎస్సై శ్రీనివాసరావు ఇతర స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, నగర డి.ఎస్.పి సింధుప్రియలు అభినందించారు.

# యోగా కోసం ప్రత్యేక పరిషత్ ఏర్పాటు

**విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు**

**విజయవాడ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో యోగ ప్రచార పరిషత్ (ఏపీవైపీపీ) ఏర్పాటు కాబోతుంది. ఈ దిశలో ఆరోగ్యశాఖలో దేశీయ వైద్య విభాగం (ఆయుష్ శాఖ) ప్రణాళికను సిద్ధం చేసింది. యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనలు ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలకు ఉపక్రమించింది. దీని ఏర్పాటుకు సుమారు రూ.10 కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా వేశారు పరిషత్ ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి కేంద్రాలుగా ప్రచార కేంద్రాలు ఏర్పాటవుతాయి. పరిషత్ చైర్మన్‌గా వైద్యారోగ్య శాఖ మంత్రి వ్యవహరిస్తారు. ఇందులో పలువురు నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. యోగా, ప్రకృతి వైద్యం, ప్రజారోగ్యం రంగాలకు చెందిన నిపుణులతో విడిగా ప్యానళ్ల కమిటీలు ఏర్పాటవుతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌లోని యోగాధ్యయన పరిషత్‌ను ఏపీ పునర్వ్యస్థీకరణ చట్టం -2014లోని పదో షెడ్యూలులో చేర్చారు. పర్యవసానంగా, భౌగోళికంగా హైదరాబాదులో ఉన్న 4 యూనిట్లు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. దీంతో రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనల్ని ప్రోత్సహించేందుకు యూనిట్లు లేవు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు 2025 రాష్ట్రంలో విజయవంతంగా జరిగాయి.



యోగాంధ్ర 2025 ప్రచార సమీక్ష సమావేశాల సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రకృతి వైద్యం, యోగా ప్రయోజనాలు, పాఠశాల విద్యలో యోగాను సిలబస్‌గా ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా యోగా పరిషత్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయుష్ అధికారులతో విపులంగా చర్చించారు. అనంతరం పరిషత్ ఏర్పాటు, కార్యకలాపాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు ఎలా ఉండాలన్న దానిపై ఆయుష్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. వార్షిక వ్యయం కింద రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేసింది. సుమారు 70 మంది వరకు సిబ్బంది. నిపుణులు అవసరమవుతారని అంచనా. సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద పరిషత్ ఏర్పాటవుతుంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి అదనంగా గ్రాంట్లు పొందే వీలుంది. ఈ పరిషత్ ద్వారా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అభ్యాసకులకు యోగా, ప్రకృతి వైద్యంపై శిక్షణ తరగతులు, పరిశోధలు జరుగుతాయి. రాష్ట్ర ప్రజల్లో యోగా, ప్రకృతి వైద్యం ప్రాధాన్యతపై అవగాహన పెంచడమే ధ్యేయంగా పరిషత్ కార్యకలాపాలుంటాయి. ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలో 26 జిల్లాలకు కలిపి విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలలో అధ్యయన, ప్రచార కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. విశాఖపట్నం ప్రచార కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలున్నాయి. విజయవాడ కేంద్రం పరిధిలో కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలున్నాయి. ఒంగోలు కేంద్రం పరిధిలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలున్నాయి. తిరుపతి కేంద్రం పరిధిలోని రాయలసీమలోని జిల్లాలున్నాయి.




# నేడు కాత్యాయనీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనం

**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

అమలాపురం, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఎదురుగా శ్రీసాయికృష్ణ నగర్లో గల ప్రణవనాద నిలయమునందు శ్రీదేవి శరన్నవరాత్రి పూజా మహోత్సవాలలో భాగంగా దుర్గాదేవిని సంప్రదాయం ప్రకారం తొమ్మిదిరోజులు నవదుర్గా స్వరూపంగా ఆరాధించడం జరుగుతుంది.నేడు ఆరవ రోజు కాత్యాయని దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు పొందగలరనివారుకోరారు.

**ఆరోవరోజు కాత్యాయనీదేవి...ఓం దేవీ కాత్యాయనీదేవ్యై నమః.**

**మంత్రం :- ఓం హ్రీం శ్రీం కాత్యాయన్యై స్వాహా హ్రీం శ్రీం కాత్యాయన్యై స్వాహా ?**

కాత్యగోత్రజుడైన కత మహర్షి కుమారుడు విశ్వవిఖ్యాతుడైన కాత్యాయన మహర్షి దుర్గాదేవి తనకు కుమార్తెగా జన్మించాలని ఘోరతపస్సు చేశారు.‘భగవతీదేవి ఆయనకు ప్రత్యక్షమై వరమును అనుగ్రహించెను. కొంతకాలము తరువాత మహిషాసురుని సంహరించుటకై బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు మరియు సమస్త దేవతలు తమ తమ తేజస్సుల అంశలతో దివ్యభూమికలో ఒక దేవిని సృష్టించారు. యాదేవి పృధ్విపై కాత్యాయన మహర్షి ఆశ్రమంలో భాద్రపద బహుళ చతుర్దశినాడు పర్వతశిఖరంలా ఆవిర్భవించి, కాత్య మహర్షి పుత్రిక కాత్యాయనిగా ప్రసిద్ధిచెందెను. యాదేవి ఆశ్వయుజ శుక్లసప్తమి, అష్టమి, నవమి తిథులలో కాత్యాయన మహర్షి పూజలందుకొని విజయ దశమినాడు సింహవాహనారూఢయై, మహిషాసురుని వధించెను. శ్రీకృష్ణభగవానుని పతిగా పొందుటకు గోకులమునందలి గోపికలు గోకులమునకు అధిష్ఠాత్రిగా వెలసిన కాత్యాయనీదేవిని యమునానదీ తీరమున పూజించిరి. కుడిచేతులు రెండు అభయ, వరముద్రలతో, ఎడమచేతులు రెండింటిలో ఒకచేతిలో కమలము, రెండవ చేతిలో ఖడ్గము ధరించిన కాత్యాయని స్వరూపము దివ్యము, భవ్యము. నవదుర్గలలో ఆరవ అవతారమైన కాత్యాయని కాత్యాయనీదేవిని భక్తితో సేవించిన సాధకులమనస్సు అలౌకిక తేజస్సుతో ఆజ్ఞాచక్రము నందు స్థిరమై, రోగ,శోక,తాప,భయములు పోయి జన్మజన్మాంతర పాపములు నశించి, ధర్మార్థ కామమోక్షములు పొందెదరు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 27 - సెప్టెంబర్ - 2025




# ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు..అన్నదాన ట్రస్ట్ కు విరాళాలు




**ఆత్రేయపురం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి,గోపాల స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం కావడంతో భవానీ భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివార్ని దర్శించుకున్నారు.అనంతరం అన్నప్రసాదాలు స్వీకరించారు. చెన్నై కి చెందిన విద్య అహీలన్ వారు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.10,116లు. గణపవరం కి చెందిన నాళం వెంకట సుబ్బారావు వారు రూ.10, 116లు . పాలకొల్లుకి చెందిన గాదె కృష్ణారావు లు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.10,116లు. విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా. ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు. మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

# గత వైసిపి ప్రభుత్వం పాలనలో టీటీడీ పరకామణిలో వేల కోట్ల దొంగతనం

**- పీవీ రవికుమార్ దగ్గరనుండి టిటిడి మాజీ చైర్మన్ భూమన, తాడేపల్లి ప్యాలస్ వరకు వాటాలు**

**- అసెంబ్లీలో ఆరోపణలు చేసిన జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో సంచలన ఆరోపణలు చేశారు.పరకామణిలో సివి రవి రవికుమార్ 29ఏప్రిల్2023 న దొంగిలించిన ఘటన సీసీ ఫుటేజీ ద్వారా రెడ్ హ్యాండెడ్ గా పట్టు పట్టుకున్నారని విచారణలో 200 కోట్ల రూపాయల భారతీయ కరెన్సీ ఇదేవిధంగా దొంగిలించాడు అన్నది నిర్ధారణ అయిందని జ్యోతులనెహ్రూ అన్నారు. 29ఏప్రిల్2023లో పరకామణి కాంప్లెక్స్ లో జరిగిన దొంగతనం 100 యూఎస్ డాలర్ల కంప్లైంట్ లో వై వి సతీష్ కుమార్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దొంగతనం జరిగిన రోజే 29ఏప్రిల్2023 న తిరుపతి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని అదే కంప్లైంట్ 9 సెప్టెంబర్ 2023న లోక్ అదాలత్ లో రాజీ చేయడం విడ్డూరంగా ఉందని ఒక దొంగతనం కేసులో రాజీ చేయడం ఎక్కడ నేను చూడలేదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.స్వామి వారి హుండీని వైసీపీలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. టీటీడీ లో దోచుకున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్కు కూడా ఇందులో వాటాలు చేరాయని వైసీపీ పాలనలో శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సిట్ విచారణకు ఆదేశించాలని తెలిపారు.జగన్ ప్రభుత్వంలో టీటీడీలో సివి రవికుమార్ దగ్గరనుండి భూమన కరుణాకర్ రెడ్డికి ఉన్నతాధికారులుగా పని చేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని విమర్శించారు. సీబీసీఐడీ నివేదికలో వైసీపీ ప్రభుత్వంలో టీటీడీలో గత వైసిపి పాలనలో వేలాది కోట్లు రూపాయలు కొట్టేసేవారని ఐదు సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులుకొన్నారని దాదాపు 200 కోట్ల రూపాయలు ఆస్తులను సివి రవికుమార్ ఒక్కడే సంపాదించారని ఇంకా ఇలాంటి వారు ఎందరో ఉన్నారని ఈ సివి రవి కుమార్ వెనుక రాజకీయ కుట్ర ఉందని ఇతని పేరిట రూ.200 కోట్లు ఆస్తులు ఉన్నాయని రిపోర్టులో తేలిందని పరకామణిలో గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవకతవకలు చేసినట్టు వారే ఒప్పుకుని సెటిల్మెంట్లు ఇచ్చారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. దేవుడు సొమ్మును దోచేసిన వారందరినీ సిట్ విచారణలో దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని కోరారు.

# కోటిపల్లి లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

**కె.గంగవరం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**



మండలంలోని కోటిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్ర మాన్నీ సర్పంచ్ పెమ్మడి బేబీ సత్తిబాబు అధ్యక్షతన నిర్వహి ంచారు.. మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా నిర్వహి స్తున్న ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు టిడిపి సీనియర్ నాయకు లు పప్పుల సాయిబాబా, అనకాపల్లి బీజేపీ ఇంచార్జి కర్రి చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు వెంటూరి వీరఘావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పుతాను అంటూ ప్రతిజ్ఞ చేస్తూ మొద లైన కార్యక్రమం మహిళలకు పౌష్టికాహార సమతుల్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా స్త్రీలలో వచ్చే రొమ్ము, నోటి, గర్భాశయం క్యాన్సర్ గురించి వివరిస్తూ, కంటి, మధుమేహం, రక్తపోటు ,దంత పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు అందిం చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దూడల నాగమణి ,మతు కుమిల్లి అమర్నాథ్,వాడ్రేవు రమణ,పంతాడి సత్తి బాబు,పెమ్మడి సింహాద్రి, జనసేన టిడిపి నాయకులు చీకట్ల సోమేష్, కుందూరు వైద్యులు , హెూ మియో వైద్యులు మిథున్, కంటి వైద్యులు కర్రి అరవింద్,దంత వైద్యులు,ఎంఎల్ హెచ్ ఓ అరుణ ఏఎన్ఎం నాగమణి, సచివాలయం సిబ్బం ది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా సిబ్బంది, గ్రామ ప్రజ లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దుర్గమ్మ ఆలయంలో ఘనంగా లక్ష కుంకుమార్చన



**మామిడికుదురు ,సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం ఈదరాడ కనకదుర్గమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన వైభవంగా జరిగింది. 116 మంది మహిళలు కుంకుమార్చనల్లో పాల్గొన్నారు.పూజల అనంతరం భారీ స్థాయిలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు.పెదపట్నంలంక కనకదుర్గమ్మ వారు స్కందమాతగా భక్తులకు దర్శనమిచ్చారు. పాశర్లపూడి బాడవలో కొలువు తీరిన అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు .ఆలయ ధర్మకర్త తోరం వెంకట రమణారావు ఆధ్వర్యంలో శతచండీ సహిత లక్ష కుంకుమార్చన, లక్ష బిల్వార్చన పూజలు ఘనంగా జరిపించారు. మగటపల్లి గాయత్రి త్రిశక్తి పీఠంలో అమ్మవారిని త్రిపురసుందర దేవిగా అలంకరించారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

# ప్రగతిలో “అడ్వాన్స్ పవర్ ఎలక్ట్రానిక్స్ సిస్టమ్స్”పై శిక్షణ

**గండేపల్లి , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త )**



ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఆండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ముద్ర ప్రైవేటు లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో అడ్వాన్స్ పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ సిమ్యులేషన్ యుసింగ్ సిమ్ పవర్ సిస్టమ్స్ అనే అంశం పై వర్కషాప్ నిర్వహించడం జరిగిందని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన గిరీష్ గుప్తా మాట్లాడుతూ నేటి పోటి సమాజంలో నూతన ఆవిష్కరణలు ముఖ్యమని వాటికి అనుగుణంగా విద్యార్థులు మారుతున్న ఆధునిక టెక్నాలజీలను నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి నరేష్ మాట్లాడుతూ ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల లో మూడు రోజుల పాటు నిర్వహించిన వర్కషాప్ ద్వారా మ్యాట్ ల్యాబ్ లో వివిధ అధునిక మెళుకువలను విద్యార్థులకు నేర్పించి వారితో సాధన చేయించారని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం.వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డాక్టర్ కె.సత్యనారాయణ ,ఇ.ఇ.ఇ విభాగాధిపతి కె.వి. దుర్గాప్రసాద్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చిన్నారులచే దేవి వేషధారణ పోటీలు

**ఆత్రేయపురం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

దసరా ఉత్సవాలలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అన్నపూర్ణ దేవి ఆలయలో దేవిశరన్నవరాత్రులలో భాగంగా చిన్నారులకు దుర్గాదేవి వేషధారణ పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రూ 1,11,116 రూపాయల కరెన్సీ నోట్లతో అలంకరణ చేశారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్యామ్ అన్నపూర్ణలు ,డా.మోహిత్ సీతలు ,తేజశ్రీ, రుషిత్, జాన్వికాలు భక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల ఆదాయం పై దృష్టి సారించాలి



**మామిడికుదురు , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త )**

గ్రామ పంచాయతీల ఆదాయం పెంపుపై దృష్టి సారించాలని ఈఓపిఆర్డి అడబాల శ్రీనివాస్ సూచించారు. గ్రామ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలు మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. పంచాయతీలు ఆర్థికంగా పరిపుష్టిగా ఉంటేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఆదాయ మార్గాలను పెంచుకోవడం తక్షణ కర్తవ్యమని దానిపై ఆలోచన చేయాలన్నారు. ట్రయినర్ వి.వెంకన్న పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ కె.వెంకటేశ్వర రావు,పి.గన్నవరం నియోజకవర్గ సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, సర్పంచ్లు జాలెం రమణ కుమారి,బళ్ళ శ్రీనివాస్,తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు తో పాటు పలువురు సర్పంచ్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింట్ ఆకస్మిక తనిఖీ



**అంబాజీపేట ,సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త)**

అంబాజీపేట మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ (ఎంఎల్ఎస్ పాయింట్) ను రామచంద్రపురం ఆర్డీవో డి. అఖిల శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గోడౌన్లో ఉన్న బియ్యం,పంచదార, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లను, ఎలక్ట్రానిక్ కాటాను,స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు .రేషన్ షాపులకు నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.తహసీల్దార్ బి.చినబాబు,ఆర్ఐ కె. ఏడుకొండలు, వీఆర్వోలు పి.వి.రమణ, డి.వెంకటేశ్వరరావు, వి.రామకృష్ణ ఐవివి.రమేష్ లు ఆర్డీవో వెంట ఉన్నారు. ఈ స్టాక్ పాయింట్ నుండి ప్రతీ నెల అమలాపురం, అంబాజీపేట, అయినవిల్లి, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తారు.

## తలంపులమ్మ తల్లిని దర్శించుకున్న పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి

**తుని ( రౌతులపూడి ),సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త )**

లోవ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తలంపులమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిణి కె. శ్రీరమణి దర్శించుకున్నారు. ఈ సందర్భముగా ఆలయ అధికార్లు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతము పలికారు. శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కులను తీర్చుకొన్నారు.అనంతరము ఆలయ వేదపండితులు, అర్చకులు శ్రీ అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించితీర్థ ప్రసాదములు శ్రీ అమ్మవారి చిత్ర పటమును అందజేశారు. తుని వి.ఆర్.ఓ, రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సొంత ఆదాయం పెంచుకునేందుకు వ్యూహాలు అమలు చేయాలి : ఎంపిడిఓ కె.హరికృష్ణ సత్యరెడ్డి

**గండేపల్లి , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త )**



గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయం పెంచుకునేందుకు వ్యూహాలు అమలు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.హరికృష్ణ సత్యరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరం నందు నిర్వహించిన మండల లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాం “ఓఎస్.ఆర్” పై శిక్షణ కార్యక్రమము గ్రామ సర్పంచ్ లు, కార్యదర్శులకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ సత్యరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ప్రాజెక్టు నిర్వహణ నైపుణ్యాల ప్రాముఖ్యత, గ్రామ పంచాయతీల సుస్థిర వనరుల కల్పన కొరకు ఆదాయ అంచనా మరియు ప్రణాళిక, గ్రామా భివృద్ధికి సొంత ఆదాయ మార్గాలను ఉపయోగించుకోవడం, పన్ను వసూళ్ల కోసం సమాజంలో వ్యక్తిగత ప్రవర్తనా నియమావళి అమలు, వినూత్న ప్రాజెక్టుల ఏర్పాటుకు నిధుల సమీకరణ మార్గాలు, సొంత ఆదాయం పెంచుకునేందుకు వ్యూహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పి.డి.ఓ ఐ.ఎన్. శ్రీనివాసు, పరిపాలన అధికారి కె.చంద్ర రావు,గ్రామ సర్పచ్ లు,పంచాయతీ కార్యదర్శు లు పాల్గొన్నారు.

# రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో స్వస్థ్ నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్ “




**శంకవరం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె. నర్సింహా నాయక్ ఆదేశాలను అనుసరించి 17 సెప్టెంబర్ నుండి 02 అక్టోబర్ 2025 వరకు జరగనున్న స్వస్థ నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని, రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య నందు నిర్వహించారు. డాక్టర్ అర్చన పర్యవేక్షణలో స్థానిక టిడిపి నాయకులు ఈ మెడికల్ క్యాంపును ప్రారంభించారు. మెడికల్ క్యాంపునకు జిల్లా నుండి కంటి వైద్య నిపుణులు హాజరయ్యి క్యాంపు కు వచ్చిన కంటి సంబంధిత రోగులను పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. క్యాంపు నందు డాక్టర్ అర్చన మరియు డాక్టర్ లలిత గర్భిణీ లను పరీక్ష చేసి అవసరమై న వారికి రక్త పరీక్షలు టీబి అనుమానిత పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేసారు. ఈ కార్యక్రమంలో హెూమియో డాక్టర్ చంద్రశేఖర్ మరియు ఎంపీహెచ్ఓ శ్రీనివాసు, సూపర్వైజర్ తాతారావు, హెల్త్ విజిటర్ నాగమణి, ఫార్మాసిస్టు, స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎం లు, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

# స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ సద్వినియోగం చేసుకోండి : వైద్యాధికారి హైమశ్రీ

**ఆత్రేయపురం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**



ఆహార వ్యవహార శైలి, పని ఒత్తిడి, వాతావరణంలో సంభవిస్తున్న మార్పులువల్ల ఇటీవల కాలంలో మహిళల్లో తరచూ సంభవిస్తున్న వ్యాధుల నియంత్రణ కోసం ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిహైమశ్రీ అన్నారు. ఆత్రేయపురం సామాజిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు ఆధ్వర్యంలో ఉచ్చిలి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉర్రింకల త్రిమూర్తులు, మీరమ్మ అధ్యక్షతన శుక్రవారం స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారిహైమశ్రీ మాట్లాడుతూ మహిళల్లో సంభవిస్తున్న గర్భకోశ వ్యాధులు, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర వ్యాధులు సంక్రమించకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. అలాగే మధుమేహం వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను తెలియ జేశారు. రక్తపోటు, రక్తహీనత సమస్యలపై అవగాహన కల్పించారు. అనారోగ్యానికి గురైన మహిళలు సత్వరమే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. యువ నాయకులు వెచ్చ అనిల్ కుమార్, ప్రోత్సాహంతో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మహిళలకు శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ ఉర్రింకల త్రిమూర్తులు, మిరమ్మ, సొసైటీ అధ్యక్షులు తోటకూర సుబ్బరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్ కుమార్, ఎంపీటీసీ. మట్ట వెంకటేశ్వర ప్రసాద్, లక్ష్మి, గ్రామ కుటమి నాయకులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. అరుణ్ కుమారి,సూపర్వైజర్లు విజయ్ భాను, దివ్య, ఏఎన్ఎం ప్రశాంతి, ఆశాలు మంగరత్నం, నూక వేణి, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మిస్ ఇండియా పోటీల్లో మూడవ స్థానంలో నిలిచిన అమూల్య ప్రియదర్శిని

## 'మిస్ ఇండియా' పోటీల్లో సత్తెనపల్లి సుందరికి తృతీయ స్థానం

**సత్తెనపల్లి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :**పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణానికి చెందిన అమూల్య ప్రియదర్శిని మిస్ ఇండియాగా పోటీల్లో మూడవస్థానంలో నిలిచారు. గోవాలో జరిగిన ఈ అందాల పోటీల్లో ఆమె పాల్గొన్నారు. ప్రపంచ మిస్ యూనివర్స్ పోటీల్లో ఇండియా నుండి ఆమె పాల్గొననున్నారు. గతంలో 'మిస్ హైదరాబాద్'గా ఆమె ఎంపికయ్యారు. ఆమె తాతయ్య చిలుకా రమేష్ సహాయ లేబర్ ఆఫీసర్‌గా పని చేశారు.

## 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో మరింత ముందుకు

>> వ్యవసాయేతర భూమికి అనుమతి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారిందని వివరించారు. నాలా యాక్ట్ వల్ల భూ యజమానులు కార్యాల యాల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇతర పనుల్లో నిమగ్నమై ఉండటంతో అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని వెల్లడించారు నాలా యాక్ట్ వల్ల బిల్డింగ్స్, ఇండస్ట్రీస్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. మొత్తంగా ఏపీ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. నాలా యాక్ట్‌ను రద్దుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కూడా ప్రకటించారని గుర్తుచేశారు. సీఎం ఆదేశాల మేరకు ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టత ఇచ్చారు.

## మరో ఐదు రోజులు వర్షసూచన

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలపడుతుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ అల్పపీడనం కొన్ని గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అది శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశముందని అంచనా వేశారు. దీని ప్రభావంతో 5 రోజులపాటు మోస్తరు వర్షాల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం,తుపాను హెచ్చరికల కేంద్రాలు తెలిపాయి.ఇక వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతుండగా, మరోవైపు తూర్పుమధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ, నేడు వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే 5 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, ప.గో., కోనసీమ, కర్నూలు ఎల్లో అలెర్ట్ ఇచ్చారు.ఇదిలా ఉండగా ఇవాళ నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురస్తాయని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఐ సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. కృష్ణపట్నం మినహా మిగతా ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎవ్వరి మొబైల్ లోనైనా దామిని యాప్ ఉంటే పిడుగుల సమాచారాన్నివారే తెలుసుకోవచ్చు. ఇది ఆండ్రాయిడ్, ఐఫోన్ రెండింటిలోనూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. మనకు దగ్గరలో 20 నుంచి 20 కిలోమీటర్లు పరిధిలో పిడుగులు పడే అవకాశాలు ఉంటే గనక ఈ యాప్ మనల్ని ముందుగానే అప్రమత్తం చేస్తుంది. అలాగే కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్లు ఈ యాప్‌లో నమోదు చేయవచ్చు. దాంతో వారిని అప్రమత్తం చేసే వీలుంటుంది.

## పదిస్థానాల్లో పోటీచేసేందుకు ఎంఎన్‌ఎం కసరత్తులు

### డిఎంకెపై ఒత్తిడి పెంచాలని కమల్‌హాసన్‌కు నేతల సూచన

**చెన్నై, సెప్టెంబరు 26:** డీఎంకే కూటమిలోని 'మక్కల్ నీదిమయ్యం' (ఎంఎన్‌ఎం) ఈ సారి ఎన్నికలకోసం మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పది స్థానాల్లో ఎంఎన్‌ఎం పోటీచేయాలని పార్టీ సమావేశంలో నేతల సూచించారు. డీఎంకే 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. ప్రస్తుతం అన్ని పార్టీలూ అసెంబ్లీ ఎన్నికల వైపే దృష్టిసారిస్తున్నాయి. ఆ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహారచనలు రూపొందించుకుంటున్నాయి. ఆ కోవలోనే ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ నేతృత్వంలోని ఎంఎన్‌ఎం గత నాలుగు రోజులుగా పార్టీ నాయకుల సమావేశాలు జరిపి అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపింది. 2018లో పార్టీని ప్రారంభించిన కమల్ మరుసటి సంవత్సరమే జరిగిన లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. పార్టీకంటూ ప్రత్యేక ఓటు బ్యాంక్ సంపాదించుకున్నారు. 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసింది. పలువురు అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇచ్చి అత్యధికంగా ఓట్లు సంపాదించుకున్నారు. కోవైలో పోటీ చేసిన కమల్ స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు 39 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 9 శాతం ఓట్లు, ఎనిమిది నియోజకవర్గాలలో 10 శాతం ఓట్లు పొందారు. అదే విధంగా 71 నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు 5 వేలకు పైగా ఓట్లు సాధించారు. ఆ తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి మద్దతు పలికారు. అయితే ముందస్తు ఒడంబడిక మేరకు డీఎంకే పార్టీ కమల్ రాజ్యసభ స్థానం ఇచ్చింది. ప్రస్తుతం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ గురించి వారి అభిప్రాయాలను కమల్ తెలుసుకున్నారు. పార్టీ నిర్వాహకులందరూ అసెంబ్లీ ఎన్నికల్లో 10కి పైగా సీట్లలో పోటీ చేయాలని, ఆ దిశగా డీఎంకే కూటమి నుండి సీట్లు పొందాలని సూచించారు. చివరగా కమల్‌హాసన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు ఆశించినంత సీట్లు పొందటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

>> వినలేదు. విద్యుత్ వినియోగించుకోకపోయినా ఆ కంపెనీలకు ఉత్తిపుణ్యాన చెల్లించాల్సి వచ్చింది. ప్రజాధనం దుర్వినియోగమైంది. సింగపూర్ వాళ్లను కూడా ఇబ్బంది పెట్టారు. ఏపీ బ్రాండ్ దెబ్బతింది. ఏపీపై నమ్మకం పోయేలా గత పాలకులు వ్యవహరించారు. ఇక యువతకు ఉద్యో గాలు కల్పిస్తున్నా, అదే విధంగా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలు ఇస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చాం. మెగా డీఎస్సీని ఆపడానికి 150 పిటిషన్లను వేసి అడ్డంకులు సృష్టించారు. మొత్తం పారదర్శకంగా ఈ నియామకాలు జరిగాయి. ఇప్పటికి 14 సార్లు డీఎస్సీ నిర్వహించాం. ప్రతీ మూడు నెలలకు ఓసారి ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు కూడా యువత పొందుతున్నారు.ఇప్పటి వరకూ 1304 జాబ్ మేళాలు జరిగాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీల్లో చదువుకున్న వారికి 94 శాతం మందికి ప్లేస్మెంట్లు దక్కాయి. రాష్ట్రంలో 3.50 కోట్ల మందికి నైపుణ్యాలపై అధ్యయనం చేస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దీనిపై శ్రద్ధ పెట్టాలి. నాలెడ్జి ఎకానమీ ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుంది." అని సీఎం వివరించారు. విశాఖలో రూ.1కి భూమి ఇస్తామంటే కొందరు వ్యతిరేకించారు. ఏడాదిలోనే టాప్ రేటెడ్ కంపెనీలు వస్తున్నాయి. 6బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. టీసీఎస్, యాక్సెంచర్, కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయి. పోర్టు సిటీ, స్టీల్ సిటీ నుంచి నాలెడ్జ్ ఎకానమీ సిటిగా విశాఖ రూపు రేఖలు మారబోతున్నాయి. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ కారిడార్లలో ఆయా రంగాలకు చెందిన పెట్టు బడులు రాబోతున్నాయి. టూరిజానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానం రూపొందించాం. కారావాన్, హోంస్టేల ద్వారా పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 వేల హోటల్ రూముల నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాం. దసరా అంటే కలకత్తా, మైసూరు లాంటి పట్టణాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు ఆ నగరాల సరసన విజయవాడను చేర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రివర్ టూరిజం, ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. ఎకో టూరిజంతో పాటు బీచ్ టూరిజం, టెంట్ సిటీల కోసం ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాం. రాష్ట్రంలో 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను అభివృద్ధి చేస్తున్నాం.

21 ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. శ్రీశైలం దేవస్థానానికి త్వరలోనే ప్రధాని మోదీ రాబో తున్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. 202930 నాటికి 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

ఈ రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఓ మంత్రుల కమిటీని నియమించాం. స్ట్రాటజిక్ క్లస్టర్ల ద్వారా వివిధ రంగాల పరిశ్రమల్ని ఆకట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

## అప్రమత్తం

>> ముఖ్యంగా కోస్తాంధ్ర,కర్నూలు,నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, పోలీస్,ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హోంమంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళకుండా ఉండాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,పొంగిపొర్లే కాలువలు, రహదారులుదాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిథిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వసూచనలు పాటించి అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూంలను సంప్రదించాలన్నారు.

## నాలా చట్టం రద్దు

>> ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కుశాసనమండలి ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు 2025కు శాసనమండలి ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ బిల్లు-2025,ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల నాలుగో సవరణ బిల్లు-2025, ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల సవరణబిల్లు- 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.

## వర్ణనాతీతం

>> గిట్టు బాటు అందలేదు. మిర్చికి 12 వేలు ఇస్తామని 6 వేలు కూడా ఇవ్వలేదు. జొన్నలకు 3300 ఉంటే 2 వేలు ధర దక్కలేదని విమర్శించారు.పొగాకు రైతులకు 18 వేలు దక్కాల్సిన చోట 3 వేలు కూడా ఇవ్వలేక పోయ్యారనీ, అరటి రైతులకు 30 వేలు ఇవ్వాల్సి ఉండగా టన్నుకు 15వేలు కూడా పలకలేదని పేర్కొన్నారు. పెసర,మినుము,వేరు సెనగ, ఇలా ఏ పంటకు గిట్టుబాటు లేదు. పత్తి పంట రైతుల తిత్తి తీసింది. ఉల్లి రైతులకు 12 వందలు ఇస్తామని మోసం చేశారు. టమాటా రైతులకు ధర తగ్గితే 8 రూపాయలు ఇస్తాం అన్నారు. ఇప్పుడు మార్కెట్ కిలో ధర 2 రూపాయలు ధర లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక టమోటాలను, ఉల్లిగడ్డలు పార బోస్తున్నారు. చంద్రబాబు ను కలవాలి అనుకున్నాం, కలిసి రైతుల సమస్యలను విన్నవించాలి అనుకున్నాం, కానీ పోలీసులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. వచ్చిన యూరియా ఎక్కడ పోయిందో తెలియదు. యూరియా మీద కనీసం మోడిని నిలదీసే దమ్ము చంద్రబాబుకి లేదు. ప్రజల పక్షాన కాంగ్రెస్ నిలబడింది అని మమ్మల్ని అడ్డుకుంటున్నారని షర్మిల ఘాటుగా విమర్శించారు.



## అసెంబ్లీలో ఎఐ ఆధారిత హాజరు నమోదు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ఏఐ ఆధారిత హాజరు నమోదు విధానం అమలుకు ప్రభుత్వం సంసిద్ధమవుతుంది. ఇకపై అసెంబ్లీలో సభ్యుల హాజరు నమోదుకు సంతకాల విధానానికి స్వస్తి పలకనుంది. దీన్ని ప్రస్తుత సమావేశాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. సభ్యులు వారి స్థానాల్లో ఉన్నప్పుడే ఫేస్ రికగ్నిషన్ ద్వారా ఆటోమేటిక్‌గా హాజరు నమోదుకానుంది. సభకు హాజరైన, గైర్హాజరైన సభ్యుల సమాచారం నిర్దిష్ట కాలవ్యవధిలో సీఎం డ్యాష్ బోర్డుకు చేరనుంది.అసెంబ్లీలో సభ్యుల హాజరు నమోదుకు సంతకాలు చేసే విధానానికి స్వస్తి పలికే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అసెంబ్లీలో ఆటోమేటిక్ హాజరు నమోదు వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన డ్యురాంక్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థకు అప్పగించింది. ప్రస్తుత సమావేశాల్లో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రస్తుతానికి నిర్దిష్ట సమయంలో సభలో సభ్యుల వీడియో రికార్డింగ్ తీసుకుని, దాన్ని డేటాలోని సభ్యుల ఫొటోలతో సరిపోల్చి జాబితా సిద్ధం చేస్తున్నారు. దీన్ని పూర్తిస్థాయిల్లో అమల్లోకి తెచ్చాక సభలో పాన్, టిల్ట్, జూమ్ కెమెరాను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సభ్యుడి ముఖ లక్షణాల్ని డేటాలో నిక్షిప్తం చేస్తారు. ప్రతి సభ్యుడికి 175 వెక్టార్ పాయింట్స్ నమోదు చేస్తారు. పీటీజెడ్ కెమెరా 180 డిగ్రీల్లో తిరుగుతూ ప్రతి గంటకూ ఓ సారి సభ్యుల ఫొటోలు తీసి సర్వర్‌కి పంపిస్తుంది. అక్కడ ముందే నిక్షిప్తం చేసిన సభ్యుల వెక్టార్ ప్యాయింట్స్‌ని, కెమెరా పంపిన ఫొటోలతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా సరిపోల్చి హాజరైన, హాజరు కాని సభ్యుల జాబితా రూపొందిస్తారు. ప్రస్తుతం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు కొందరు శాసనసభ సమావేశాలకు హాజరుకాకుండానే రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లిపోతున్నారు. ఆటోమేటిక్ విధానం అమల్లోకి వస్తే దీనికి అడ్డుకట్ట పడనుంది. శాసనసభ సమావేశాలకు కొందరు ఎమ్మెల్యేలు ఆలస్యంగా రావడం, కీలకమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు గైర్హాజరవడం, సమావేశం ముగియడానికి చాలా ముందే వెళ్లిపోవడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం మాట్లాడుతున్నప్పుడు సభలో సుమారు 50 మంది సభ్యులే ఉండటంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభ్యులంతా విధిగా సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయుల్ని సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశాలతో చీఫ్ విప్, విప్‌లు సభ్యులతో మాట్లాడి, సమయపాలన పాటించాలని గట్టిగా సూచించారు.

## పదేళ్లలోపున్న చిన్నారుల్లో అత్యధికంగా ట్రైగ్లిజరైడ్స్

### పిన్నవయసులోనే గుండెపోటు మరణాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** దేశంలో 5 నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టులో వెల్లడైంది. బెంగాల్‌లోని 67 శాతం, సిక్కింలోని 64 శాతం, నాగాలాండ్‌లోని 55 శాతం, అస్సాంలోని 57 శాతం, జమ్మూకశ్మీర్‌లోని 50 శాతం పిల్లల్లో అత్యధిక స్థాయిలో ట్రైగ్లిజరాయిడ్స్ ఉన్నట్లు వైద్యఆరోగ్యశాఖ సర్వేల్లో తేలింది. రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండెసంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కేరళ, మహారాష్ట్ర పిల్లల్లో మాత్రం అత్యల్పంగా ట్రైగ్లిజరైడ్స్ ఉన్నట్లు తేల్చారు. కేరళలో 16.6 శాతం, మహారాష్ట్రలో 19.1శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంక పథక అమలు మంత్రిత్వశాఖ విడుదలచేసిన భారత్‌లోచిన్నారులు 2025 బుక్‌లో ఈ నివేదిక ఇచ్చారు. చండీఘడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ నివేదిక విడుదల చేశారు. ప్రభుత్వ మంత్రిత్వ కార్యాలయాలు, శాఖలు సేకరించిన డేటా ద్వారా అంచనా వేశారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 201921, నేషనల్ న్యూట్రిషన్ సర్వే 2016-18 రిపోర్టులను ప్రచురించిన తరహాలో డేటాను సేకరించారు. ప్రి మెచ్యూరిటీ, తక్కువ బరువు ఉన్న పిల్లల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అఫిక్సియాఅంటే ఆక్సిజన్ అందకపోవడం, గాయాలు, న్యూమోనియా వల్ల కూడా శిశువుల్లో మరణాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న టీనేజర్లలో అయిదు శాతం మంది హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీలో అత్యధికంగా హైపర్ పిల్లల సంఖ్య 10శాతంగా ఉంది. ఆ తర్వాత యూపీ8.6, మణిపూర్8.3, చత్తీస్‌ఘడ్7 శాతం రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఉన్న 16శాతం మంది టీనేజీ యువతలో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

## జిఎస్టీ సంస్కరణలతో రూ.8వేల కోట్ల లబ్ధి

>> ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. 'పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన టిడిపి కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆ గ్రామానికి వెళ్ళి భాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్ధిక సాయం చేయడంతో పాటు పాడె మోశారు. రాజకీయ ప్రేరేపిత హింసకు బలైపోయిన వారికి అండగా నిలబడేందుకు ప్రభుత్వ ఉద్యోగం హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకున్నాం. తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులుకు ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించాం. సిఎంతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ విషయంలో చొరవ చూపారు. తీవ్రవాదుల హింసకు బలైపోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర గతంలో ఉంది. అదే క్రమంలో ఇప్పుడు రాజకీయ హింసకు బలైపోయిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు'అని పయ్యావుల కేశవ్ తెలిపారు.

## విచారణ కమిటీ

>>లక్ష్యమని వెల్లడించారు. డిగ్రీ కళాశాలలో సంప్రదాయ కోర్సులకు ఆదరణ తగ్గిందన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు ప్రభుత్వ కాలేజీల్లో ప్రారంభిస్తామని తెలిపారు. కాలేజీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని,న్యాయపరమైన ఇబ్బందులుఅధిగమించి తదుపరి చర్యలుతీసుకుంటామని మంత్రి లోకేష్ అన్నారు.

## త్రిసభ్య ధర్మాసనం స్టే

>>ప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో నూనె కల్తీచేసిన నెయ్యివినియోగించారనే ఆరోపణలపై 15నెలల్లో సిబిఐ సిట్ బృందం అధికారులు లోతుగా సమగ్ర దర్యాప్తు చేపట్టారు. 2019 నుండి 2024వరకు ఐదేళ్లలో టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసి రకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ప్రధాన అరోపణలు.ఇప్పటికే లడ్డూల తయా రీలో జంతువుల కొవ్వునూనె కల్తీచేసి వాడారనే దుమారం రేపిన నేపథ్యంలో కల్తీనెయ్యిసరఫరా చేసిన తమిళనాడులోని ఏఆర్ డైరీపై తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. 10లక్షల కిలోల నెయ్యిసరఫరాకు ఏఆర్ డైరీకి 2024మే 15న ఆర్డర్ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతో బాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సర ఫరా చేసిందనేది టిటిడి ఫిర్యాదులో పేర్కొంది.

### వారం - వర్జ్యం

27-09-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.03
అనూరాధ రా.1.07
వర్జ్యం : ఉ.7.22-9.09
దు.తె.5.58-ఉ.7.34
శుభసమయం: ఉ.5.30-6.30, సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఓర్పుతో ముందుకు సాగుతారు.

**మిథునం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూరు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**సింహం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** ఎదుటి వారి విషయాలలో జోక్యం వద్దు. ఆర్థికాభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఇంటి యందు శుభకార్యాల గురించి సన్నిహితులతో చర్చిస్తారు. వస్తులాభం.

**ధనుస్సు:** పురాతన వస్తు సేకరణ చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** స్త్రీ మూలంగా ధనలాభం పొందుతారు. కోర్టు కేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**కుంభం:** ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు దరికి చేరుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పారిశ్రామికరంగంలో రాష్ట్రం బలోపేతం

### లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధిపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ పారిశ్రామిక రంగంలో అనుహ్యాంగా బలపడుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.రాష్ట్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.. ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడు రెట్ల మేర పెట్టుబడులు సాధించాం.. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ఇలా అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. వస్తు రవాణా తూర్పు, కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతమని వివరించారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందన్నారు.. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని సీఎం చంద్రబాబు.స్పష్టం చేశారు .భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను.తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి.. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగు, అయిదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలో మీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి.వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే, హైస్పీడ్ రైల్వే కారిడార్‌కు కూడా కేంద్రం అంగీకరించింద్ధి అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్ బెంగళూరు కారిడార్, హైదరాబాద్ చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్ పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగింద్ధి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటీనీ విశాఖలో ఏర్పాటు చేయలని భావిస్తున్నామన్నారు. ఏరో స్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, అగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ లైఫ్ సైన్సెస్ తదితర రంగాలపై దృష్టి కేంద్రీకరించాం. ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో ఉత్పత్తి చేస్తోంది. 2014-19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతో పాటు ఓ మోడల్ టౌన్ షిప్ ను కూడా అభివృద్ధి చేసింది.ఇసుజు, హీరోమోటార్స్ లాంటి సంస్థలు కూడా మా హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ యాంక్సిలరీ యూనిట్లను వేధిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయారు. 2.4 ట్రిలియన్ ఎకానమీ, 450 బిలియన్ ఎగుమతులు, తలసరి ఆదాయం లాంటి లక్ష్యాలను పెట్టుకున్నాం.. అలాగే వందశాతం అక్షరాస్యత, 95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులను సాధించటం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకూ 10 రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి.. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి .. గత పాలకులు ఐదేళ్ల కాలంలో నిర్వహించిన సమావేశాలు కేవలం 13 మాత్రమే అన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# శ్రీ పీఠంలో శ్రీ కనకదుర్గ అవతారం..మహాశక్తి యాగానికి పోటెత్తిన మాతృమూర్తులు



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
శ్రీ పీఠంలో శరన్నవరాత్రులు పురస్కరించుకొని ఐదవ రోజు శ్రీ ఐశ్వర్యాంబిక అమ్మవారు శ్రీ కనకదుర్గ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దుర్గా సూక్త ప్రత్యంగిరా హెూమములను వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ ఘనంగా నిర్వహించారు. శ్రీ పీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి యాగానికి మహిళా మూర్తులు పోటెత్తారు. 100 కోట్ల కుంకుమార్చనలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారి అనుగ్రహం పొందారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు మహా ప్రసాదాన్ని అందజేశారు. అయోధ్య బాల రాముని కళ్యాణ రాముని ఉత్సవమూర్తికి బంగారు పాదుకులు, ధనస్సు లకు స్వామివారి చేతులమీదుగా హారతి మంత్రపుష్ప సమర్పణ చేశారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం అందరికీ ఉండాలని పరిపూర్ణానంద కోరారు. కుంకుమార్చన కార్యక్రమం ఐదో రోజుకి 60 కోట్లకి చేరుకున్నాం అన్నారు. ఈరోజు ఒక విశేషమైన రోజు అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఒక ఆనవాయితీగా వస్తున్న శ్రీరాముడి యొక్క ఆయుధాలు లేదా వారి యొక్క పాదుకలు లేదా వారికి సంబంధించింది మొదటి సంవత్సరం పాదుకలు వచ్చాయి. రెండవ సంవత్సరం ధనుర్బాణాలు వచ్చాయి. ఇప్పుడు మూడో సంవత్సరం ఆయనే వచ్చాడు అంటే ముందు ఆయన పాదుకలు తర్వాత ఆయన ఆయుధము అన్నారు. వాటిని దర్శించుకోవడం మనందరి భాగ్యం అన్నారు. 29వ తేదీన శ్రీ పీఠంలో విద్యార్థిని విద్యార్థులకు సామూహిక సరస్వతీ పూజను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# గత ప్రభుత్వంలో ప్రభుత్వ లేఅవుట్లన్నీ నిరుపయోగం : ఎమ్మెల్యే సత్యప్రభ

**- ప్రత్తిపాడు నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల పట్టాలు అక్రమాల పుట్ట అంటూ అసెంబ్లీలో ప్రస్తావన**

**ప్రత్తిపాడు , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
ప్రత్తిపాడు నియోజకవర్గంలో జగనన్న ఇళ్ల పట్టాల పేరుతో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు వేదికగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగనన్న పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయి అన్నారు. నియోజకవర్గంలో వందల ఎకరాల భూములను సేకరించి సుమారు 120 లే అవుట్లు వేసినా, వాస్తవానికి ఇళ్ల నిర్మాణం జరిగింది కేవలం 20 లే అవుట్లలోనే అన్నారు. మిగతా 100 లే అవుట్లు అన్నీ నిరుపయోగంగా ఉన్నాయన్నారు. అలాగే, నివాసయోగ్యమైన ప్రదేశాలు కాకుండా, ముంపు, ముప్పు ఉన్న ప్రాంతాలు, కొండ ఎగువ ప్రాంతాలు, గిరిజన గ్రామాల్లో కొండపోడు భూములు సైతం ఇళ్ల స్థలాలుగా మార్చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాలకు సుదూరంగా ఉన్న ప్రాంతాల వంటి అనువుకాని భూములను లబ్ధిదారులకు కేటాయించడం వల్ల చాలా వరకూ పేద కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యారని ఆమె తెలిపారు. జగనన్న ఇళ్ల స్థలాలు కాగితాల్లో తప్ప వాస్తవంగా లేవని తెలియజేశారు.

చాలామంది లబ్ధిదారులకు కనీసం తమ స్థలం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది పేదలకు న్యాయం చేయడం కాదని, పేదల పేరిట జరిగిన అతిపెద్ద దోపిడీగా ఎమ్మెల్యే సత్య ప్రభ సభలో స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ హామీపై మాట్లాడిన ఆమె, "అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల ఇల్లు స్థలం తప్పకుండా ఇస్తామన్న కూటమి ప్రభుత్వ వాగ్దానంపై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వేసిన నిరుపయోగ లే అవుట్లను సమీక్షించి, వాటిలో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కాలువలు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించి అర్హులైన కుటుంబాలకు స్థలాలను కేటాయించాలని శాసనసభ వేదికగా ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# భక్తులతో పోటెత్తిన ఆలయాలు



**- శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన ఉచ్చిలి విజయదుర్గా అమ్మవారు**
**- భక్తి శ్రద్దలతో కుంకుమ పూజలు ఆచరించిన మహిళలు**

**ఆత్రేయపురం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
కోరిన కోర్కెలు తీర్చేతల్లిగా భక్తులకువిజయాన్ని చేకూరిస్తూ విజయ దుర్గా అమ్మవారిగా కొలువుదీరిన ఆత్రేయపురం మండలం ఉచ్చిలి కాలువ రేవులో వెంచేసియున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామునుండి ఆలయం లో విశేష పూజలు నిర్వహించారు. ఐదవ రోజు శుక్రవారం కావడంతో భక్తులుదుర్గాదేవి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేవి నవ రాత్రులు మహెూత్సవాలు సందర్భంగా ప్రతి రోజూ వందలాది మంది భక్తులు విచ్చేసి విజయదుర్గ అమ్మవారిని దర్శిం చుకుంటున్నారు. ఈ నేపధ్యంలో మండలంలోని ఆత్రేయపురం,వాడపల్లి, పేరవరం, ర్యాలి, పులిదిండి, వేలి చేరు,తాడిపూడి, గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామునుంచే భవానీ దీక్ష దారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించి అమ్మవార్ని దర్శించుకున్నారు..ఆలయ ఆలయ కమిటీ అధ్వర్యంలో ఏర్పాట్లు చేశా రు. కొత్తలంక రాము శర్మ, ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన, వివిధ పుష్పాలతో అమ్మవార్ని అలం కరిం చారు. కమిటీ సభ్యులు, భవానీ దీక్ష దారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఎంపీ సతీష్ బాబు చొరవతో జాలర్లకు విముక్తి



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
శ్రీలంక జాఫ్నా జైలులో సుమారు 52 రోజులపాటు నిర్బంధంలో ఉన్న కాకినాడ జిల్లాకు చెందిన నలుగురు మత్స్యకారులు కే శ్రీను వెంకటేశ్వర్, కర్రీ నూకరాజు బుర్రయ్య, చందా నాగేశ్వర్ రావు, పంతాడి బ్రహ్మానందం ఎంపీ సానా సతీష్ బాబు చొరవతో జైలు నుంచి విడుదలై స్వదేశానికి చేరుకోనున్నారు. మత్స్యకారులు నాగపట్నం వెళ్లి ఒక పాత ట్రాలర్ పడవ కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా, నావిగేషన్ లోపం కారణంగా తెలియకుండానే శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. దీనితో శ్రీలంక నేవీ గత ఆగస్టు 4న అదుపులోకి తీసుకొని జాఫ్నా జైలులో ఉంచింది. జాఫ్నాలోని కయిట్స్ సివిల్ కోర్టు సెప్టెంబర్ 12న వారి విడుదలకు ఆదేశాలు జారీ చేసి, పడవను కూడా తిరిగి ఇవ్వాలని ఆ కోర్టు ఆదేశించినా, అనుసంధాన లోపాలు, ప్రక్రియల ఆలస్యం కారణంగా వారి స్వదేశ ప్రవేశం ఈ నెల 25వ తేదీ వరకు వాయిదా పడింది. ఎంపీ సానా సతీష్ బాబు,ఏపీ భవన్ కమిషనర్ డా. ఆర్జా శ్రీకాంత్ శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ దినేష్ జే తో ప్రత్యేక సమన్వయం జరిపి, కోర్టు నుంచి మళ్లీ స్పష్టమైన అనుమతులు పొందిన అనంతరం, మత్స్యకారులను సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చెయ్యబోతున్నట్టుగా తెలిపారు. శ్రీలంక నౌకాదళం అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ వరకు తీసుకువెళ్లి, భారత కోస్ట్ గార్డ్ అధికారులు రామేశ్వరంలోని మండపం బేస్ సమీపంలో సాయంత్రం 6 గంటలకు అధికారికంగా అప్పగించనున్నారని ఎంపీ సతీష్ బాబు ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.

# పెద మల్లాపురంను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయండి

**- గిరిజనులకు వినతికి సానుకూలంగా స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

**శంఖవరం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
ప్రత్తిపాడు నియోజకవర్గంలోని సబ్ ప్లాన్ ఏజన్సీ గ్రామాలన్నింటిని కలిపి పెద మల్లాపురం కేంద్రంగా ప్రత్యేక గిరిజన మండలం ఏర్పాటు చేయాలని శంఖవరం మండలం గిరిజనులు కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వగా ఆయన సానుకూలంగా స్పందించారు. కాకినాడలోని ఎంపీ కార్యాలయంలో రైల్వే డివిజనల్ కమిటీ సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గిరిజన నేతలు ఎంపీ శ్రీనివాస్ ను కలిసి తమ డిమాండ్లను వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న కొత్త జిల్లాలు, మండలాల పునర్వ్యవస్థీకరణలో పెద మల్లాపురంను గిరిజన మండలంగా ఏర్పాటు చేసి, కొత్తగా ఏర్పాటు చేసి, రంప చోడవరం జిల్లాలో కలపాలని కోరారు. ఐటిడిఏ కార్యాలయాన్ని కూడా పెద మల్లాపురంలో ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే సబ్ ప్లాన్ ఏజన్సీ గ్రామాల గిరిజనులు అభివృద్ధికి



ఆమడదూరంగా ఉన్నారని, సబ్ ప్లాన్ ఏజన్సీ గ్రామాలను ఐదవ షెడ్యూల్డులో ఏరియాలో కలపాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కోరారు. కార్యక్రమంలో పెద మల్లాపురం జనసేన అధ్యక్షుడు కొరుప్రోలు రమేష్, వీర మహిళ జర్తా సరస్వతి, గిరిజన హక్కుల సాధన కమిటీ సభ్యులు జర్తా ముసలయ్య, భూసరి బాలరాజు, తుంపాటి శ్రీను, వెలుగుల లక్ష్మణ్, కుమార్, తుంపాటి అజ్జమ్మ, తోట మునలయ్య, బెదల లక్ష్మణ్, జర్తా శ్రీను, తురుం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లిలో ఘనంగా కుంకుమ పూజలు



**గండేపల్లి , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం మల్లేపల్లి కొత్తూరు ఇనకోటి వారి స్థలం లో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద రెండవ వార్షికోత్సవం సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజలు జరిపించారు. గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ దొమ్మ శ్రీను దంపతులు పీటల మీద కూర్చుని ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పూజలు చేయడం వలన ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, లక్ష్మీ కటాక్షం లభించాలని, అమ్మవారి అనుగ్రహం కలగాలని, అమ్మవారిని ఆరాధించిన వారికి ఆమె అనుగ్రహం పొంది, కోరిన కోరికలు నెరవేరుతా యన్నారు. ఈ కార్యక్రమంలో చింతా వినయ్ శర్మ, అడబాల గంగారావు, సూరిబాబు,వెలిది సుబ్రహ్మణ్యం ,పడాల శ్రీనివాస్, ఉండమట్ల వెంకటేశ్వరరావు, త్రి మూర్తులు,నరవ శ్రీనివాస్,సోమిశెట్టి శ్రీను,ఇనకోటి భాస్కర రావు,స్వామి,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఉల్లాసంగా..ఉత్సాహంగా.. మహిళా కబడ్డీ పోటీలు

**గండేపల్లి , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్ నందు నిర్వహించిన కబడ్డీ ఫైనల్ పోటీలు ఉల్లాసంగా..ఉత్సాహంగా..ఆహ్లాదకరమైన వాతావరణంలో హెూరాహెూరీగా సాగాయి.గత కొద్దీ రోజులుగా హెూస్ట్ విద్యార్థినులకు నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొంది ఫైనల్ కు చేరిన ఇరు జట్ల మధ్య నిర్వహించిన కబడ్డీ పోటీలు ఎంతో హెూరాహెూరీగా జరిగాయి. ఈ సందర్భంగా ఫైనల్ పోటీలకు విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు యువతకు ఎంతో ముఖ్యమని క్రీడా పోటీల వలనపోటీ తత్వం స్నేహభావం పెంపొందుతాయని మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని వివరించి విజేత టీమ్ కు ట్రోఫీ అందజేసి అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జ్ జి.హరీష్ రెడ్డి,వార్డెన్ సరిత, ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్కెలు తీర్చే కల్పవల్లి 'వారాహి మాత'

**- మూడు వేల మట్టి గాజులతో వారాహి మాతకు అలంకరణ**

**అంబాజీపేట , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
దేవీ శరన్నవరాత్రుల మహెూత్సవాలను పురస్కరించుకుని మాచవరం శివారు శ్రీరామ్ ఘాట్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ రాజేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని వారాహీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అమలాపురం కు చెందిన వారాహీ ఫ్యాన్సీ షాప్ యజమాని సమకూర్చిన వివిధ వర్ణాలతో కూడిన మట్టిగాజులను వారాహీ మాతకు అలంకరించారు. ఆలయ అర్చకులు మాచరి సూర్యనారాయణ మూర్తి(సూరిబాబు),రాజేశ్వర రావు,(రాజు)ల ఆధ్వర్యంలో వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశ్వయుజ శుద్ధ పంచమి శు క్రవారంనాడు గాజుల అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగి కృష్ణ చైతన్య,గుత్తుల సురేష్ కుమార్, కొమ్ముల బాబి,దాసరి వీర వెంకట సత్యనారాయణ, గుత్తుల



సత్యనారాయణ, దొమ్మేటి సత్య మోహన్,వాకపల్లి దుర్గా ప్రసాద్,మణికంఠ, ఆనంతబాబు,గంద్రోతు శ్రీను,అప్పన బాలాజీ,కాసు బుజ్జి,మట్టపర్తి సత్యనారాయణ, కొప్పినీడి ఈశ్వరరావు, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వాహనం అని స్టిక్కర్ వేసి

# గంజాయి తరలిస్తున్న స్మగ్లర్ ముఠా

**- తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బందిపై దూసుకెళ్లిన కారు**



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జిల్లా జాతీయ రహదారి-16 కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ గేట్ వద్ద ప్రభుత్వ వాహనం అని స్టిక్కర్ వేసి ఉన్న ఇన్నోవా కారు ఆపకుండా సిబ్బందిని,తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను ఢీకొడుతూ వెళ్లిపోయినట్లు సమాచారం. గంజాయి తరలిస్తున్న ముఠా గా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అనిరాసి ఉన్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇన్నోవా వాహనం విజయనగరం నుండి రాజమండ్రి వైపు ప్రయాణిస్తుంది. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వాహనంలో డ్రగ్స్ తరలిస్తున్నారనే అనుమానంతో టోల్ ప్లాజా వద్ద ఆపేందుకు ప్రయత్నించిన జగ్గంపేటకు చెందిన పోలీస్ అధికారి పోలీసులను చూసి టోల్ గేట్ సిబ్బందిని ఢీకొడుతూ దూసుకెళ్లిన కారు. కారులో పోలీస్ యూనిఫారం ఉందని, పోలీస్ అధికారికి చెందిన వాహనంగా అధికారులు అనుమానిస్తున్నారు. తప్పించుకున్న వాహనం కోసం గాలిస్తున్న ఏపీ పోలీసులు.

## మహాలక్ష్మీగా దర్శనమిచ్చిన కనకదుర్గ..కరెన్సీ తో అమ్మవారి అలంకరణ

**శంఖవరం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
మండలంలోని కత్తిపూడి లో వేంచేసి ఉన్న విజయ కనకదుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. కత్తిపూడి బ్రిడ్జి వద్ద నెలకొన్న అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. నవరాత్రుల లో భాగంగా శుక్రవారం అమ్మవారిని కొత్త కరెన్సీ నోట్ల అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఈ విశేష అలంకరణ కు దండలు గా కరెన్సీ నోట్లు ను రూపొందించి ఆలంకరించారు. దేవీ నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా అమ్మవారిని,అమ్మ వారి గర్భాలయం,అంతరాలయం ముఖ మండపం లను నోట్ల తో అలంకరించారు ఆలయ పూజారి దివేదుల నాని దివేదుల జగన్నాధ శర్మలు ఆలయంలో తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు శరన్నవరాత్రి మహెూత్సవంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో భారీ అన్నదానం నిర్వహించారు మహిళలు భవానీలు గ్రామస్తులు



అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు

# భవానీ భక్తులతో అలరారిన వాడపల్లి క్షేత్రం

**- స్వామివారి ఒక్కరోజు ఆదాయం, రూ 5,73 లక్షలు**
**- చంటిపిల్లల తల్లులకు, వృద్దులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు : డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు**



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త ) :**
ఏడువారాల వెంకన్నగా భాషిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శుక్రవారం వేలాది మంది భక్తులతో కిటకిట లాడింది. ఏడువారాలు నోము ఆచరించే భక్తులు, భవానీ భక్తులతో ఆలయ పరిసరాలన్నీ గోవిందనామ స్మరణతో మార్మో గాయి. ఏడు వారాల నోము ఆచరించే భక్తులు కోరిన కోర్కెలు నాలుగు వారాలు తిరిగేసరికి కేశన పల్లి గ్రామానికి చెందిన దంపతులకు మెగా డీఎస్సీ లో ఎంపిక కావడంతో ఆ స్వామితో ఆనందం పంచుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నప్రసాదా లను స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నిత్య అన్నదాన పథకానికి. సికింద్రాబాద్, చెందిన పసుపులేటి శరత్ చంద్రబాబు సుజాత దంపతులు వారి కుటుంబ సభ్యు లు రూ. 50,116/- నిత్యాన్నదాన పదానికి వేలు. రాజమండ్రి చెందిన ఉండవల్లి మెహర్ కార్తీక్, వారి కుటుంబ సభ్యులు రూ. 50,116/- వేలు. నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్య నిర్వా హణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, నూతన దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సీనియర్ అసిస్టెంట్ మనోజ్, ప్రసాద్, శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు. ఉదయం శ్రీ లక్ష్మి ఐశ్వర్య హెూమం, గోపూజ, అష్టోత్తర శతనామావళి, నిత్య కళ్యాణం, బాలభోగం, నివేదన, పవళింపు సేవ, తదితర కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. స్వామివారికి వివిధ సేవల ద్వారా రూ, 5,73,916/-లక్షలు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక



ప్రకటన ద్వారా తెలియజేసారు.

దేవస్థానం ఉప కమీషనర్, ఈఓ నల్లం సూర్య చక్రదరరావు శనివారం వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు,దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్, అలాగే చంటిపిల్లల తల్లులకు, శ్రీ వారి సేవలకు దక్షణ ద్వారం గుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు.


## సీల్డ్ టెండరు & E-టెండరు ప్రకటన

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ పుష్పాలంకరణ మరియు విద్యుత్ అలంకరణ చేయుటకు ది.03-10-2025 శుక్రవారం రోజున టెండరు నిర్వహించబడును. ఈ కార్యక్రమమునకు అర్హత,అనుభవం కలిగిన వ్యక్తులు గాని, సంస్థలు గాని పాల్గొనుటకు ఆహ్వానం.

| S.No | Name of the work | EMD | Start date | End date |
|---|---|---|---|---|
| 1 | Supply of Garlands, Flowers, Fruits for Decoration from 10-10-2025 to 18-10-2025 on the occasion of Brahmothsavalu-2025. | Rs.4.0 lakhs | 27-09-2025 | 03-10-2025 |
| 2 | Providing temporary illumination to the on occasion of Brahmothsavalu-2025 (9days). | Rs16,143.00 | 25-09-2025 | 01-10-2025 |
| 3 | Photos, videos etc. | Rs.1,00,000/- | 03/10/2025 at 3.30pm | |
| 4 | సంస్కృత కార్యక్రమములు | Rs.1,00,000/- | 03/10/2025 at 3.30pm | |
| 5 | బాణా సంచారం | Rs.50,000/- | 03/10/2025 at 3.30pm | |

మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చును. మిగతా వివరములకు దేవస్థానం కార్యాలయం నందు పని వేళలలో సంప్రదించవలెను

తేది: 26-09-2025
వాడపల్లి.

శ్రీ నల్లం సూర్య చక్రధర రావు
Deputy Commissioner& Executive Officer


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps